APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

**రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం**

**బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు 7 లక్షల ఎక్స్‌గ్రేషియా**



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త: చేవెళ్ల బస్సు ప్రమాదం పై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అలాగే ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల ఎక్స్ గ్రేషియా క్షతగాత్రులకు రూ.2 లక్షల పరిహారాన్ని ప్రకటించినట్లు చెప్పారు.

## దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

**తేమ పేరుతో మోసం చేస్తున్నారు.. జిల్లా పర్యటనలో కవిత విమర్శలు**



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | మంగళవారం, 04 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 65 | పేజీలు 12 | వెల : 5/-

## చేవెళ్ల బస్సు ప్రమాదం ఢీ కొట్టిన దాని కంటే

# టిప్పర్ బస్సుపై పడటం వల్లనే!

- ప్రయాణీకులు కంకరలో కూరుకుపోవడం వల్లే మృతులసంఖ్య పెరుగుదల
- మీర్జాగూడ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం
- ఘటనలో 21 మృతి చెందగా మరి కొందరి పరిస్థితి విషమం
- సంఘటనాస్థలిలో రోదనలతో నిండి పోయినహృదయవిదారక దృశ్యాలు
- ఒకే కుటుంబంలో ముగ్గురు కూతుళ్ల మృతి ప్రమాదం మిగిల్చిన విషాదం!
- ఉన్నత విద్య చదివించాలని కలలు కన్న ఎల్లయ్య గౌడ్ ఆశలు కల్లలు
- అఖిలరెడ్డి అనే ఎంబీఏ విద్యార్థిని ప్రమాదానికి బలి
- ఒక క్షణికావేశం,డ్రైవర్‌ల నిర్లక్ష్యం రోడ్డు భద్రతపై ప్రశ్నార్థకం?
- క్షతగాత్రుల మృతదేహాల్ని కుటుంబ సభ్యులకు అప్పగింత







(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొట్టింది.హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న లారీ ఎదురుగా వస్తున్న ప్రయాణికుల బస్సును ఢీకొట్టింది.

**ఘటనలో 21 మృతి చెందగా మరి కొందరి పరిస్థితి విషమం**

తాండూరు డిపోకు చెందిన ఆర్టీసూ బస్సును కంకర లోడుతో వెళుతున్న టిప్పర్ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు అందులో కూరుకుపోయారు. ఈ ఘటలో టిప్పర్ డ్రైవర్‌తో 21 మంది మృతి చెందారు. కొందమంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు. బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వీరిలో

## ఎన్నో ఏళ్ల నాటి

# నిరీక్షణకు తెర

**ఇక భూముల అమ్మకాలు, కొనుగోళ్ల భూములన్నింటికీ పట్టాలు.**

**2020 లో న్యాయస్థానం ఆదేశాల కారణంగా ఆగిపోయిన ప్రక్రియ**

**2020 లో న్యాయస్థానం ఆదేశాల కారణంగా ఆగిపోయిన ప్రక్రియ**



**చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)** తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకాలు, కొనుగోళ్ల విషయంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ అనేది లక్షలాది మంది చిన్న, సన్నకారు రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రధాన సమస్య.

ఈ సమస్యకు సంబంధించిన న్యాయపరమైన చిక్కులు తాజాగా తొలగిపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం దరఖాస్తుల పరిష్కారానికి అనుమతిస్తూ ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో రైతన్నల ఏళ్ల నాటి నిరీక్షణకు ఒక విశ్రాంతి లభించింది.

ఇక భూముల అమ్మకాలు, కొనుగోళ్ల భూములన్నింటికీ పట్టాలు.

కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి వ్యవస్థ స్థానంలో తీసుకురానున్న భూ భారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ చట్టం 2024లో సాదాబైనామాలకు చట్టబద్ధత కల్పించే అంశాన్ని చేర్చింది. ఈ నిర్ణయం ద్వారా తెల్ల కాగితాలు లేదా బాండ్ పత్రాలపై మాత్రమే భూమిని కొనుగోలు చేసిన నిజమైన యజమానులకు మేలు జరుగుతుంది. గతంలో భూముల నమోదు రుసుములు ఎక్కువగా ఉండటం వలన పేద రైతులు ఈ పద్ధతిని ఆశ్రయించారు. దీనివల్ల పట్టాదారు పత్రాలలో ఒకరి పేరు, భూమిపై మరొకరి ఆక్రమణ ఉండటంతో ఎక్కువగా భూ తగాదాలు పెరిగాయి.

2020లో న్యాయస్థానం ఆదేశాల కారణంగా ఆగిపోయిన ప్రక్రియ ఈ తగాదాల పరిష్కారం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో దరఖాస్తులు స్వీకరించినా ఉన్నత న్యాయస్థానం తాత్కాలిక ఆదేశాలు కారణంగా ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా ఉన్నత న్యాయస్థానం ఆ ఆదేశాలను రద్దు చేయడంతో, సాదాబైనామాలకు పట్టాలు జారీ చేసేందుకు అడ్డంకులు తొలగాయి. ఈ నిర్ణయం తెలంగాణ వ్యాప్తంగా పెండింగ్ దరఖాస్తు దారులకు పట్టాలు రానున్నాయి. జగిత్యాల జిల్లాలో మాత్రం 35,010 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో మెట్‌పల్లి (4,489), రాయికల్ (3,104), మల్లాపూర్ (3,025) వంటి ప్రాంతాల్లో ఎక్కువ దరఖాస్తులు ఉన్నాయి.

**రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉన్న**

**పెరింగ్ దరఖాస్తులు**

రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉన్న ఈ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడం అనేది సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉన్న పెద్ద బాధ్యత. ఈ చర్యతో రైతులకు తమ భూమిపై హక్కు దక్కడంతో పాటు, ప్రభుత్వ పత్రాలలో తమ పేర్లు నమోదు అవుతాయి. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న రైతుల సమస్యలకు పరిష్కారం లభించినట్లేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం

## బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు 7 లక్షల ఎక్స్‌గ్రేషియా

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

చేవెళ్ల బస్సు ప్రమాదం పై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అలాగే ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల ఎక్స్ గ్రేషియా క్షతగాత్రులకు రూ.2 లక్షల పరిహారాన్ని ప్రకటించినట్లు చెప్పారు

**రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం**

సోమవారం రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు తెచ్చిన ప్రజల సహకారం అవసరం అని ఈ సందర్భంగా మంత్రి పొన్నం కోరారు. తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఆర్ అండ్ బీ నుండి బ్లాక్ స్పాట్స్ గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం అని చెప్పారు. బస్సుల ఫిట్నెస్ పై రవాణా శాఖ సీరియస్ గా చర్యలు తీసుకుంటుందన్నారు. అలాగే, ఘటనకు పై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రమాదాలు జరగకుండా రవాణా శాఖ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ఈరోజు జరిగిన ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డులో డివైడర్ లేకపోవడం వల్ల ప్రమాదం జరిగింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది. వాహనాల స్పీడ్‌లాక్ ఎంత వరకు అమలవు తున్నాయి చూడాలి. దానిని బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణా శాఖ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ సీరియస్‌గా యాక్టివ్‌గా ఉండాలి. ఘటన జరిగినప్పుడు దాడులే కాదు నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణా శాఖ గౌరవాన్ని ప్రజల్లో ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలి' అని మంత్రి పొన్నం ఆదేశించారు.

అందరూ ఎఫెక్టివ్‌గా పని చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను పొన్నం హెచ్చరించారు. రవాణా శాఖ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను కంట్రోల్ చేయవచ్చన్నారు. ప్రజలకు వేధింపులు లేకుండా రవాణా శాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. రవాణా శాఖలో కొత్తగా వచ్చిన ఉద్యోగులకు సీనియర్లు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఆజ్ఞాపించారు. టిప్పర్ లారీలు ఇసుక, డస్ట్ తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్ కప్పుకొని తీసుకువెళ్లాలని సూచించారు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షణ చేయాలి అని మంత్రి పొన్నం ఆదేశించారు.



# ఎస్ఎల్‌బీసీ పూర్తిచేసి తీరతాం

**కాంగ్రెస్‌కు పేరొస్తుందనే ఈ ప్రాజెక్టును పక్కనపెట్టారు..ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**మంత్రులతో కలిసి మన్నెవారిపల్లిలో 'హెలిబోర్న్ సర్వే'ను ప్రారంభించిన సీఎం**



మహబూబ్‌నగర్, అచ్చంపేట తెలుగు జనశక్తి : శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ)ను పూర్తిచేస్తే కాంగ్రెస్ కు పేరొస్తుం దనే రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్, హరీశ్‌లు ఈ ప్రాజెక్టును పక్కనపెట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. సొరంగం పనులు పూర్తిచేసి తీరతామన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా మన్నెవారిపల్లి వద్ద ఎస్ఎల్‌బీసీ సొరంగం తవ్వకం పునరుద్ధరణలో భాగంగా హెలి బోర్న్ మ్యాగ్నటిక్ జియో ఫిజికల్ సర్వేను ఆయన ప్రారంభించారు.

2లో..

# ఎస్ఎల్బీసీ పూర్తిచేసి తీరతాం

**కాంగ్రెస్‌కు పేరొస్తుందనే ఈ ప్రాజెక్టును పక్కనపెట్టారు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**మంత్రులతో కలిసి మన్నెవారిపల్లిలో 'హెలిబోర్న్ సర్వే'ను ప్రారంభించిన సీఎం**



**మహబూబ్‌నగర్, అచ్చంపేట తెలుగు జనశక్తి :** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ)ను పూర్తిచేస్తే కాంగ్రెస్ కు పేరొస్తుం దనే రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్, హరీశ్‌లు ఈ ప్రాజెక్టు ను పక్కనపెట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. సొరంగం పనులు పూర్తిచేసి తీరతామన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా మన్నెవారిపల్లి వద్ద ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వకం పునరుద్ధరణలో భాగంగా హెలి బోర్న్ మ్యాగ్నటిక్ జియో ఫిజికల్ సర్వేను ఆయన ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి హెలికా ప్టర్‌లో వచ్చిన సీఎం జాబితా కింద ప్రస్తుతం ఉన్న భూములతో పాటు కొత్తగా చేర్చే వాటితో సవరణ జాబితాను పక్కాగా ప్రకటించనున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో ఒక కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఇందులో వక్ఫ్, ఇనామ్, భూదాన్, ఎనిమీ, ఎవాక్యూ, అటవీ, అసైన్డు, ఎండోమెంట్, నీటి పారుదల ప్రాజెక్టు, రోడ్ల కోస సేకరించిన, నివాసాల కోసం ఉపయోగిం చిన భూములు ఉండనున్నాయి. నవంబర్ నెల మొదటి వారంలో ఈ వివరాలను తెలంగాణ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ వెబ్ ఫోర్టల్‌లో అప్ లోడ్ చేయనున్నారు.

**భూముల రిజిస్ట్రేషన్ల పారదర్శకత, కచ్చితత్వం కోసం చర్యలు**

భూముల రిజిస్ట్రేషన్లలోపారదర్శకత కచ్చితత్వం కోసం చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు ఆగస్టు 25వ తేదీన రాష్ట్ర రెవెన్యూ శాఖను ఆదేశించింది. తొమ్మిది వారాల్లో నిషేధిత భూముల జాబితాను సరి చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపించాలని స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ నిషేధిత భూముల జాబితాను వెంటనే రూపొం దించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ముగ్గురితో కమిటీని నియమించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించింది. ఈ కమిటీ ఛైర్మన్ గా చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) ఉండగా, రిటైర్డు జడ్జీ ఒకరు, మరొకరు సర్వే అండ్ సెటిల్ మెంట్ కమిషనర్ కార్యాలయం నుంచి కన్వీనర్ గా ఉన్నారు. వివాదాస్పద భూముల వివరాలపై వచ్చే అప్పీళ్లు, ఫిర్యాదులను ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణయం తీసుకున్నది. రెవెన్యూ శాఖ ఉత్తర్వుల మేరకు మండల తహశీల్దార్లు సమర్పించిన వివరాల ప్రకారం ప్రొహిబిటెడ్ ఆర్డర్ బుక్ (పీఓబీ) లో భూముల వివరాలు చేర్చారు. దీనిపై అభ్యంతరాలు స్వీకరించిన తరువాత, వాటిని పరిశీలించి తుది జాబితాను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది.

**రిజిస్ట్రేషన్ యాక్టులోని సెక్షన్ 22-ఏ ప్రకారం గెజిట్ నోటిఫికేషన్**

తెలంగాణ రిజిస్ట్రేషన్ యాక్టు లోని సెక్షన్ 22-ఏ ప్రకారం గెజిట్ నోటిఫికేషన్ ఇస్తారు. ఈ సెక్షన్ క్రింద ప్రకటిస్తే సదరు భూములపై క్రయ విక్రయాలు చేయడానికి అధికారులకు ఎలాంటి అధికారం ఉండదు.ఒక వేళ భూ భారతి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వెళ్లినా అక్కడా వీలు కాదు. వక్ఫ్, ఇనామ్, భూదాన్, ఎనిమీ, అటవీ, అసైన్డు, ఎండోమెంట్, నీటి పారుదల ప్రాజెక్టు, రోడ్లు, నివాసాల కోసం సేకరించిన భూములు సుమారు 77 లక్షల ఎకరాల వరకు ఉన్నాయి. ఇవే కాకుండా మరో 18 లక్షల ఎకరాలు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేని వ్యవసాయ భూములు ఉన్నాయి.

**నాలా భూములుగా మార్పు చేసినవి కూడా నిషేధిత జాబితాలోకి!**

వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతర భూములుగా (నాలా) మార్పు చేసిన 3 లక్షల ఎకరాలను కూడా నిషేధిత జాబితాలోకి చేర్చారు. ప్రస్తుతం తెలంగాణలో 2.5 కోట్ల ఎకరాలు ఉండగా ఇందులో 1.53 లక్షల ఎకరాల వరకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉన్నాయి. ఇవి పోను మిగతా ఒక కోటి ఎకరాల వరకు నిషేధిత భూముల జాబితాలో ఉండనున్నాయి. ఈ జాబితా ప్రకారం రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ప్రభుత్వ భూములకు పూర్తి రక్షణ ఉండనున్నట్లు అధికారులు అంటున్నారు.

**నిషేధిత భూముల జాబితాకు ఇప్పటికైనా మోక్షం కలిగేనా?**

అధికారపార్టీలోని రియల్ వ్యాపారులతో ప్రభుత్వ అధీనంలోని భూములు అన్యాక్రాంతమైతున్న సంఘటనలు అనేకమున్నాయి. ప్రభుత్వ భూములను సైతం పట్టాలుగా మార్పు చేసిన ఘనత రెవెన్యూ అధికారులదే. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిషేధిత భూముల జాబితాను మరోసారి కోరుతున్నట్లు తెలుస్తోంది. గతం లో రెవెన్యూ చట్టాలకు విరుద్ధంగా భూ క్రయవిక్ర యాలు జరగడంతో ప్రభుత్వాలు అబాసుపాలైయింది. మరోసారి ప్రజల దృష్టిలో దోషిగా ఉండకుడదనే ఉద్దేశ్యంతో భూములను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటుంది. దీంతో ప్రభుత్వ భూములకు రక్షణ కానున్నట్లు తెలుస్తోంది.

# టిప్పర్ బస్సుపై పడటం వల్లనే!

మొదటి పేజీ తరువాయి

ఎక్కువగా విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లోని పలుకళాశాలలో చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. స్టూడెంట్స్ అంతా ఆదివారం సెలవుకావడంతో ఇంటికి వెళ్లి తిరిగి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా హైదరాబాద్, బీజాపూర్ హైవేపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రెండు గంటల పాటు వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. క్రేన్‌ల సహాయంతో లారీ, బస్సులను పక్కకు జరిపి ట్రాఫిక్‌ను మామూలు స్థితికి తెచ్చారు.

**ఒకే కుటుంబంలో ముగ్గురు కూతుళ్ల మృతి ప్రమాదం మిగిల్చిన విషాదం!**

మృతుల్లో 10 నెలల శిశువుతో పాటు మహిళలు, విద్యార్థినులు ఉండటం హృదయ విదారకం.ఒకే కుటుంబంలో ముగ్గురు కుమార్తె ల దుర్మరణం.ఈ దారుణ ప్రమాదం తాండూరు పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన ఎల్లయ్య గౌడ్ కుటుంబాన్ని అంతులేని విషాదంలో ముంచి వేసిన నేపథ్యం.ఆయన ముగ్గురు కుమార్తెలు తనూష, సాయి ప్రియ, నందిని ఈ దుర్ఘటనలో మృతి చెందారు. అక్కాచెల్లెళ్లు ముగ్గురూ హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో ఉన్నత విద్య చదువుకుంటున్నారు. ఇటీవల ఓ పెళ్లి వేడుకలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపిన వారు, క్షణాల్లోనే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తాండూరు పట్టణాన్ని దుఃఖంలో ముంచేసింది.

**ఉన్నత విద్య చదివించాలని కలలు కన్న ఎల్లయ్య గౌడ్ ఆశలు కల్లలు**

డ్రైవర్‌గా పనిచేస్తూ నలుగురు కూతుర్లను



అల్లారుముద్దుగా పెంచుకుంటూ, ఉన్నత విద్య చదివించాలని కలలు కన్న ఎల్లయ్య గౌడ్ ఆశలు ఈ ప్రమాదంలో ఆవిరయ్యాయి. ఇప్పటికే ఒక కుమార్తెకు వివాహం జరిపిన ఆయన, మిగిలిన ముగ్గురు చదువుకుంటున్న సమయంలో ఈ ఘోరం జరగడం కుటుంబ సభ్యులను, బంధువులను కన్నీరుమున్నీరు చేసింది.

**అఖిలరెడ్డి అనే ఎంబీఏ విద్యార్థిని ప్రమాదానికి బలి.**

యాలాల మండలం లక్ష్మీనారాయణ పూర్‌కు చెందిన అఖిలరెడ్డి అనే ఎంబీఏ విద్యార్థిని కూడా ఈ ప్రమాదంలో మృతిచెందింది. ఘటనాస్థలానికి చేరుకున్న ఆమె తల్లి, కుటుంబసభ్యులు ఆత్మహృదయకర దృశ్యాలను చూసి బోరున విలపించారు. హైదరాబాద్-బీజాపూర్ హైవేపై మిర్జాగూడ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రక్ డ్రైవర్ నిర్లక్ష్యమే ఈ విషాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. తప్పుడు దిశలో (రాంగ్ రూట్‌లో) వేగంగా వస్తూ లారీ బస్సును ఢీకొట్టడంతో ఇంతమంది అమాయక ప్రాణాలు బలయ్యాయి.

**ఒక క్షణికావేశం, డ్రైవర్‌ల నిర్లక్ష్యం రోడ్డు భద్రతపై ప్రశ్నార్థకం?**

ఒక క్షణికావేశం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఎన్నో కుటుంబాల జీవితాలు చిద్రమయ్యాయి. ఈ ఘోర దుర్ఘటన మరోసారి రోడ్డు భద్రత ప్రాముఖ్యతను, వాహనదారుల బాధ్యతను గుర్తు చేసింది. విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించాలని స్థానికులు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ చేవెళ్ల దుర్ఘటనతో తాండూరు పట్టణం ఇప్పుడంతా విషాదంలో మునిగి ఉంది.

**క్షతగాత్రుల మృతదేహాల్ని కుటుంబ సభ్యులకు అప్పగింత**

క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా తాండూరు వాసులు ఉన్నారు. అయితే, చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 18 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. తాండూరు, వికారాబాద్, గాంధీ, ఉస్మానియా వైద్యులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించారు. మృతదేహాలని వారి స్వస్థలాలకి పంపించారు. నాగమణి మృతదేహం కర్ణాటకలోని భానూర్‌కు తరలించారు. అనూష, సాయిప్రియ, నందిని, నజీర్ అహ్మద్, విద్యార్థి అఖిల మృతదేహాలని తాండూరుకు పంపించారు. అలాగే, కల్పన, గుణమ్మ మృతదేహాలు హైదరాబాద్ బోరబండకు తారిబాయి మృతదేహం గంగారం తండాకు తరలించారు.

# కేసీఆర్ మళ్లీ సీఎం ఎలా అవుతారు?

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, అమీర్‌పేట:** మరో 500 రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం చేస్తూ కేటీఆర్ పగటి కలలు కంటున్నారని.. ప్రజల మధ్యకు రాని కేసీఆర్ సీఎం ఎలా అవుతారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. గత భారత రాష్ట్ర సమితి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సోమవారం ఉదయం ఎర్రగడ్డ డివిజన్‌లో లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సోమవారం ఉదయం ఎర్రగడ్డ డివిజన్‌లో పార్టీ నేతలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. 'రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలవాలనుకోవడంలో తప్పు లేదుగానీ పరిమితికి మించి విమర్శలు చేయడం సరికాదు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలకు హద్దే లేకుండా పోతోంది' అని ఎద్దేవా చేశారు. పేరుకే జూబ్లీహిల్స్ అయినప్పటికీ రోడ్లన్నీ మురికికూపాలుగా మారాయని, ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని 2 పార్టీలనూ విమర్శించారు."జూబ్లీహిల్స్‌లో తెదేపా, జనసేన కార్యకర్తలు కూడా భాజపా విజయం కోసం పని చేస్తున్నారు. ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వస్తారా, లేదా అన్నది ఇంకా నిర్ణయించలేదు. చిరంజీవి ప్రధాని మోదీని అభిమానిస్తారు. అలాగని జూబ్లీహిల్స్‌లో భాజపాకు మద్దతుగా ప్రచారం చేయాలని ఆయనను మేం అడగలేదు. మా అభ్యర్థి దీపక్‌రెడ్డి మొదటినుంచీ నియోజకవర్గంలో అందుబాటులో ఉన్నారు. కేసులకు భయపడకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు దారుస్సలాంకు వెళ్లి సూట్‌కేసులు అందిస్తాయి కాబట్టే అసదుద్దీన్ ఒవైసీ ఇతర ప్రాంతాల్లో పోటీలో ఉండటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 42 శాతం బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు పోటీ చేసే అర్హత ఉండదని సీఎం చెప్పగలరా?' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో ప్రచార బాధ్యత భుజాలపై వేసుకొని ప్రచారం చేస్తున్నానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం హామీ ఒక్కటే నెరవేర్చిందని.. మిగిలిన వాటి సంగతేమిటని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. 'జూబ్లీహిల్స్‌లో భాజపాయే గెలుస్తుంది. రెండో స్థానంలో ఎవరుంటారో చెప్పలేను. ప్రచారంలో తిరుగుతుంటే ప్రజల నాడి అర్థమైంది. భాజపా, కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిల మధ్య త్రిముఖ పోరు ఉంటుంది.

# దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

**తేమ పేరుతో మోసం చేస్తున్నారు.. జిల్లా పర్యటనలో కవిత విమర్శలు**



**ఆదిలాబాద్,తెలుగు జనశక్తి నవంబర్03.** రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

**జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు**



**హైదరాబాద్, నవంబర్ 03.** జూబ్లీహిల్స్ బైపోల్‌లో కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిసు న్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్ లతో మంత్రి వివేక్, అజారుద్దీన్ , కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్ లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దుతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం సంతోషంగా ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్ ను మంత్రిని చేశామని..ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్ లను చేశాం.. జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి అజారుద్దీన్. తెలంగాణ కోసం గొప్ప పోరాటం చేశారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన తనకు చాలా మంది మద్దతుగా నిలిచారని.. ఇప్పుడు నవీన్ యాదవ్ మద్దతిచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేయని పని కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు కోదండరాం. ఎన్నికల తరువాత కూడా కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో జన సమితి నాయకులు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు కోదండరాం.

# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

**కారు, బుల్డోజర్‌కు మధ్యపోటీ**

**జూబ్లీహిల్స్‌లో సునీతను గెలిపించాలి**

**రేవంత్ హయాంలో అన్నీ లూటిఫికేషన్‌లే**

**బోరబండ రోడ్‌షోలో కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్ నవంబర్03.** పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడ దంటే సునీతమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. కారు, బుల్డోజర్ల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ బోరబండలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్సార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్‌ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింద ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైడ్రా బాధితుల బాధను చూస్తే ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు వస్తాయన్నారు. హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిందని కేటీఆర్ అన్నారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ప్రతి పేద వాడికి మేం అండగా నిలబడతాం.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని స్పష్టం చేశారు. సునీతమ్మకు అండగా నేనున్నా.. కేసీఆర్ ఉన్నారు.. పక్కనే తెలంగాణ భవన్ ఉందని తెలిపారు. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ వద్దకు వస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వాళ్లు భయపెడితే.. మేం వచ్చి వాళ్ల సంగతి తేలుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక్కరిని కూడా మోసం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టలేదని అన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండే÷–లళైంది.. ఇంకా అమలు కావట్లేదని తెలిపారు. స్కూటీలు రాలేదు.. ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. రూ.4వేలు పెన్షన్ రాలేదు.. ఏ ఒక్క హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తేనే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే పేదల ఇళ్లు కూలగొట్టారు.. మహిళలను మోసం చేశారని.. హైదరాబాద్‌ను బర్‌బాద్ చేశాడు.. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేశారు.. ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న తెలంగాణను లాస్ట్ ప్లేస్‌కు దిగజార్చారని అన్నారు. రైతులను, కౌలు రైతులను, రైతు కూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీకి పంపేందుకు పైసలు ఉన్నాయి కానీ.. పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ.100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని అన్నారు. తమ వద్ద నిధులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బహిరంగంగా ఈ మాటలు చెప్పారని చెప్పారు. మరో ఎమ్మెల్యే వంద కోట్లు కావాలంటూ ప్రపంచ బ్యాంక్‌కు అప్లికేషన్ పెట్టుకున్నారని తెలిపారు. కంటోన్మెంట్‌లో రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెప్పారన్నారు. ఇప్పటి వరకు ఆ నియోజ కవర్గానికి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. అక్కడ చేయని అభివృద్ధి.. జూబ్లీహిల్స్ ఎలా చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. నోటిఫికేషన్‌లు లేవు కానీ.. లూటిఫికేషన్ మాత్రం చేస్తున్నారుని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇవ్వాలంటున్న నిరుద్యోగులను లాఠీలతో కొడుతున్నారని తెలిపారు. ఆడబిడ్డతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదని అన్నారు. మాగంటి గోపీనాథ్ గుర్తుకు వచ్చి సునీతమ్మ ఏడిస్తే.. కాంగ్రెస్ మంత్రులు ఆమెను అవమానించారని మండిపడ్డారు. కన్నీళ్లను కూడా రాజకీయం చేస్తే దౌర్భాగ్యులు ఈ కాంగ్రెస్ నేతలని విమర్శించారు. ఏం చేసేది లేకపోతే.. కుర్చీలో ఎందుకు కూర్చున్నావని ప్రజలు రేవంత్ రెడ్డిని నిలదీస్తున్నారని అన్నారు. హైదరాబాద్ బోరబండలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్సార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్‌ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బోరబండలో వచ్చిన జనాన్ని చూస్తుంటే గెలుపు పక్కా అని తేలిపోయిందని అన్నారు. మెజార్టీ ఎంత అనేది తేలాల్సి ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఎలా ఉండే తెలంగాణ.. ఇప్పుడు ఎలా అయ్యిందో అందరూ ఆలోచించాలని జూబ్లీహిల్స్ ప్రజలకు కేటీఆర్ సూచించారు. తులం బంగారం ఇస్తామని చెప్పి.. మెడలో ఉన్న గొలుసులు కూడా లాక్కొంటున్నారని మండిపడ్డారు. సర్దార్ కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందని.. వాళ్లను పెట్టిన హింసకు సమాధానం చెప్పాల్సిన టైమ్ వచ్చిందని అన్నారు. హిట్లర్ వంటి నియంతలకు కూడా పరాభవం తప్పలేదని.. ఇక రేవంత్ రెడ్డి ఎంత అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ఓటేయకపోతే జూబ్లీహిల్స్ పథకాలు రద్దు చేస్తామని రేవంత్ బెదిరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎవడబ్బ సొమ్మని పథకాలు బంద్ చేస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను గెలిపించండి.. కాంగ్రెస్ గల్లా పట్టి పథకాలు అమలు చేపిస్తామని స్పష్టం చేశారు. రంజాన్ తోఫా లేదు.. బతుకమ్మ చీర లేదు.. క్రిస్మస్ గిఫ్ట్ లేదు.. అన్ని బంద్ అయ్యాయని అన్నారు. హైదరాబాద్‌ను బర్బాద్ చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 4 కోట్ల మంది ప్రజల తరఫున 4 లక్షల మంది జూబ్లీహిల్స్ ప్రజలు తీర్పు చెప్పబోతున్నారని వ్యాఖ్యానించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దొంగ ఓట్లు వేస్తారంటా.. పైసలు ఇచ్చి ఓట్లు కొంటారంటా.. పైసలు ఇస్తే తీసుకొని.. కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు.

# మహిళల కలలకు చిరునామా ఇందిరమ్మ ఇల్లు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 03:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో ఈరోజు గృహప్రవేశం ఆనందోత్సాహాలతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొన్నం అనూప్ గౌడ్ హాజరయ్యారు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు సింగరవేన మానస మాట్లాడుతూ ఇల్లు కట్టుకోవాలని ఎన్నేళ్ల కల ఇప్పుడు నెరవేరింది ఇప్పటి వరకూ అద్దె ఇల్లు ఇక నుంచి మా సొంత ఇల్లు కేవలం పథకం కాదు ఇది మా కుటుంబానికి బలమైన అండ అని భావోద్వేగంగా తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండల గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఏఎంసీ చైర్మన్ సుకినే సంతాజీ సూరారం శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మండ సుమన్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ బచ్చు బాపురావు దాట్ల ప్రవీణ్ మొలుగురి భాస్కర్ కుర్ర చంద్రప్రకాశ్ పోలాటి తిరుమల్‌రావు భాష బోయిన సంతోష్ ఉట్కూరి ప్రణీత్ గౌడ్ పెంకచికల్‌పేట్ జగన్నాధపూర్ శాఖ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ ముష్కే శ్రీనివాస్ శేఖర్ గౌడ్ రఘురాం గౌడ్ రాంభూపాల్ రెడ్డి చల్లూరి వేణు ఇరువాల సాంబయ్య పులింటి సంపత్ గడల అజయ్ తదితరులు పాల్గొన్నారు మహిళల కలలకు చిరునామా ఇందిరమ్మ ఇల్లు అన్న నమ్మకంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం గ్రామంలో సంతోష వాతావరణాన్ని నెలకొల్పింది అని ప్రజలు భావిస్తున్నారు





# బీసీలకు42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వినతిపత్రం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్03:**

ఎల్కతుర్తి మండల తహసీల్దార్‌కు 42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి నాయకులు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొంకూరి రాజు సహా పలువురు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉపాధి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు పార్లమెంట్‌లో వెంటనే చట్టం చేయాలని ఆ చట్టాన్ని రాజ్యాంగ రక్షణ కోసం తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై చట్టం అమలు చేయించే బాధ్యత తీసుకోవాలని కోరారు అంతేకాక బీసీలలో అత్యంత వెనుకబడిన వర్గాలకు ఉపవర్గీకరణ చేసి సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రతి సంవత్సరం 20,000 కోట్లు బీసీ సబ్‌ప్లాన్ కోసం కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ గత ఏడాది కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి వాటిలో 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు ఈ ఏడాది కూడా ఇదే విధమైన పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు బీసీల విద్యా ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రెండు సంవత్సరాలకు గానూ 40 వేలు కోట్లు తక్షణమే కేటాయించి సంపూర్ణంగా ఖర్చు చేయాలని కోరారు బీసీల జనాభాకు తగ్గట్టు నామినేటెడ్ పోస్టులు బోర్డు చైర్మన్షిప్ సలహా మండళ్లలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన ఆధారంగా పారదర్శక చర్యలు తీసుకొని బీసీలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదే ఉందని నాయకులు హెచ్చరించారు




# భారీ వర్షాల కారణంగా

ఖిలా వరంగల్ ప్రాంతంలోని శివనగర్ 80 ఫీట్ల రోడ్డులో దెబ్బతిన్న.

క్షేత్రస్థాయిలో నాలా కల్వర్ట్‌ను పరిశీలించిన.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక ఎమ్మార్వో మహ్మద్ ఇక్బాల్,

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల వల్ల దెబ్బతిన్న మౌలిక వసతులను త్వరితగతిన పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.డ్రెయినేజ్ వ్యవస్థలో లోపాలు లేకుండా, వర్షపు నీరు సులభంగా పారే విధంగా తగిన శాశ్వత చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మరలా తలెత్తకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎల్బీసీ టన్నెల్ వన్ ప్రాంతంలో ఎలిబోర్న్ ఏరియల్ ఎలక్ట్రో మ్యాగ్నెటిక్

# సర్వే ప్రారంభించిన ముఖ్యమంత్రి



**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఎన్ని అడ్డంకులొచ్చినా తొలగించుకుంటూ ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల కోసం నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ( ఎన్ జి ఆర్ ఐ) శాస్త్రవేత్తల నేతృత్వంలో అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద ముఖ్యమంత్రి సమక్షంలో హెలికాప్టర్ ద్వారా హెలిబోర్న్ ఏరియల్ ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ సర్వే ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక శాసనసభ్యులతో కలిసి ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు.రెండు దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్టును మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి చేపట్టాం. ఆ క్రమంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మిగిలిపోయిన 9.8 కిలోమీటర్ల పనుల కోసం ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు, టన్నెల్ నిర్మాణాల్లో అనుభవం కలిగిన ఆర్మీ అధికారుల సేవలను వినియోగించి ముందుకు వెళుతున్నాం. ఎన్జీఆర్ఐ నేతృత్వంలో నిర్వహిస్తున్న సర్వే వల్ల భూగర్భంలో 800 నుంచి 1000 మీటర్లలోపు ప్రతి 2.5 మీటర్లలో రాయి, నీటి ప్రవాహాలకు సంబంధించిన పరిస్థితి ఎలా ఉందన్నది తెలుస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రాంతమంతా టైగర్ రిజర్వ్ ఉంది. పర్యావరణం విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రావిటీ ద్వారా 30 టీఎంసీలను 3 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు సరఫరాకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టుకు 1983 లో పునాది పడినప్పటికీ ఆ తర్వాత రెండు దశాబ్దాల పాటు పనులు జరగలేదు. తిరిగి 2004 లో నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాజెక్టు టన్నెల్-1, టన్నెల్ 2 పనులు ప్రారంభమయ్యాయి. గ్రావిటీ ద్వారా నీటిని తరలించే ఈ ప్రాజెక్టు 44 కి.మీ టన్నెల్ కోసం ఆనాడు దాదాపు 33 కి.మీ పూర్తి చేయగా, గత ప్రభుత్వ హయాంలో దశాబ్దకాలం ఈ ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రాజెక్టును ప్రారంభించిన నాడు ప్రపంచంలోనే అత్యంత అధునాతన టన్నెల్ బోర్ మిషన్ ఉపయోగించి ప్రయోగాత్మకంగా పనులు చేపట్టారు.దేశంలోనే ఇదొక అత్యుత్తమ ప్రాజెక్టు. 44 కి.మీ టన్నెల్ ప్రాజెక్టు ప్రపంచంలోనే మరెక్కడా లేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు మంచి పేరు రావడమే కాకుండా నయా పైసా



ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని సరఫరా చేయొచ్చు. ప్రస్తుతం ఏఎంఆర్ ప్రాజెక్టు ద్వారా తరలిస్తున్న నీటికి కేవలం విద్యుత్ చార్జీల కోసం ఏటా 500 కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. గడిచిన పదేండ్లలో కేవలం విద్యుత్ చార్జీలే 5 వేల కోట్లు చెల్లించాం. ఎస్ఎల్‌బీసీతో పాటు కృష్ణా నదిపై బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయక పోవడం వల్ల సాధించుకున్న తెలంగాణ లక్ష్యం నెరవేరలేదు. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయని కారణంగా మన వాటా మనం వాడుకోలేక పోయాం. నికర జలాల హక్కులు కలిగినప్పటికీ పదేండ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకపోవడంతో తెలంగాణలోని ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు అభ్యంతరం చెబుతోంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్-ఎల్‌బీసీని పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్లినప్పుడు ఊహించని ప్రమాదం సంభవించింది. మాకెంతో బాధ కలిగించింది. ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకున్నాం. అందుకే అనుభవం, అత్యంత నైపుణ్యం ఉన్న వారిని ఇక్కడికి రప్పించాం. ప్రాజెక్టును పూర్తి చేయడానికి భారత సైన్యం నుంచి కూడా అధికారిని డిప్యుటేషన్‌పై తెచ్చుకున్నాం.ఈ క్రమంలో టన్నెల్ పనులను ముందుకు తీసుకెళ్లడానికి భూగర్భంలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయడానికి ఈ సర్వేను చేపట్టాం. పైగా అదనంగా పైగా ఖర్చు లేకుండా ఆనాడు వేసిన అంచనాలతోనే ఈనాడు పనులు పూర్తి చేయనున్నాం. నీటి పారుదల ప్రాజెక్టుల విషయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు ఇప్పటికే తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. ఇప్పుడు పూర్తి చేసుకోలేకపోతే మరెప్పుడూ పూర్తి చేసుకోలేం. ఎన్ని అడ్డంకులొచ్చినా తొలగించుకుంటూ దీన్ని పూర్తి చేసుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. నిధులకు ఎలాంటి ఆటంకం లేదు. గ్రీన్ చానెల్ ద్వారా మంజూరు చేస్తాం. ప్రాజెక్టు పనులను పూర్తి చేయడానికి మర్లపాడు తండా, కేశీ తాండా, నక్కలగండి తాండా వాసులకు డిసెంబర్ 31 నాటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు పూర్తి చేస్తాం. ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న వారికి ఎలాంటి నష్టం లేకుండా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి ఏసీపీ ఎం. రమేష్

**నీలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: నవంబర్ 3 :**

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఏసీపీ మంగళవారం అంతర్గాం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.తనిఖీల కోసం స్టేషన్‌కు చేరుకున్న ఏసీపీకి పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించి, కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను కూడా ఏసీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులపై సమీక్ష జరిపి అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు.తరువాత సిబ్బందితో శాఖాపరమైన సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల్లో పోలీస్ వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఏసీపీ రమేష్ అన్నారు."ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించడం ప్రతి పోలీస్ సిబ్బందికి బాధ్యత" అని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు

పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

రైతు సంబంధిత పథకాలకు లక్ష కోట్లకు పైగా వ్యయం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, కోనరావుపేట మండలాల్లో మూడు సీసీఐ

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు ఇచట అధికారులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు



# ఆదివారం సెలవులని బంధువుల ఇంటికిబయల్దేరి మధ్యలోనేమృతి

## మరొక ప్రమాదంలో దంపతుల మరణం మరో ముగ్గురికి గాయాలు

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

యాదాద్రి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన గర్దాసు ప్రశాంత్ (32), భార్య ప్రసూన(28) దంపతులు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు.ఆదివారం సెలవు దినం కావడంతో వరంగల్ జిల్లా పాలకుర్తిలో ఉన్న బంధువుల ఇంటికి సంతోషంగా బైక్‌పై బయల్దేరారు. బీబీనగర్ పెద్దచెరువు సమీపంలోకి రాగానే ప్రశాంత్‌కు ఫోన్ రావడంతో రోడ్డు పక్కన వాహనాన్ని ఆపి ఫోన్ మాట్లాడుతున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్టకు కారులో వెళ్తున్న ఓ కారు బీభత్సం సృష్టించింది. అతి వేగంతో అదుపుతప్పి రోడ్డు పక్కన నిలబడి ఉన్న దంపతులపైకి దూసుకెళ్లింది. దీంతో ప్రశాంత్ అక్కడికక్కడే చనిపోగా, ప్రమా దం ధాటికి ప్రసూన బీబీనగర్ చెరువు అడుగులో ఎగిరి పడి మృతి చెందింది.

**మరొక ప్రమాదంలో దంపతుల మరణం**

**మరో ముగ్గురికి గాయాలు**

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన తంగెళ్లపల్లి షణ్ముక్, చైతన్యపురికి చెందిన భార్గవ్, వరంగల్ పద్మానగర్‌కు చెందిన సాయిరిత్ హైదరాబాద్‌లోని ఓ కళాశాలలో బీటెక్ చదువుతున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడిని దర్శించుకోవాలని భావించారు. ఇందుకోసం ఎల్బీనగర్‌లో సెల్ఫ్ డ్రైవింగ్ కారును అద్దెకు తీసుకొని బయలుదేరారు. బీబీనగర్ చెరువు సమీపంలోకి రాగానే వీరి వాహనం అతివేగంగా



నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన బైక్ ఆపి ఫోన్ మాట్లాడుతున్న దంపతులను బలంగా ఢీకొట్టింది. దీంతో దంపతులు మృతి చెందడంతో పాటు కారు నడుపుతున్న షణ్ముక్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కారులో ఉన్న భార్గవ్, సాయిరిత్‌కు తీవ్ర గాయా లయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. షణ్ముఖ, సాయిరిత్‌ల పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు బీబీనగర్ పోలీసులు చెబుతున్నారు. నిర్లక్షపు డ్రైవింగ్ ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంజీఎం సూపరిండెంట్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన డా. పి.హరీష్ చంద్రా రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



# జీవిత ధృవీకరణ పత్రం తప్పనిసరి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**




పెన్షన్, హెల్త్ కార్డు రెన్యూవల్ చేసుకోవాలని మందమర్రి ఏరియా పీఎం ఎస్.శ్యాంసుందర్ సోమవారం ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి మాజీ ఉద్యోగులు మీ సేవ నందు లైఫ్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో సింగరేణి మాజీ ఉద్యోగులు పెన్షన్, సి.పి.ఆర్.ఏం.ఎస్ - ఎన్.ఈ మెడికల్ హెల్త్ కార్డు రెన్యూవల్ కోసం మీ సేవ నందు సంప్రదించాలని అన్నారు. లైఫ్ సర్టిఫికేట్ కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని లేనిచో పెన్షన్ డబ్బులు నిలిచిపోవడం, మెడికల్ కార్డు చెల్లుబాటు వాలిడిటి అయిపోతుంది అని అన్నారు. సింగరేణి ఉద్యోగుల అందరూ తమకు తెలిసిన మాజీ ఉద్యోగులకు ఈ విషయం తెలియజేయాలని అన్నారు.

# 16న "మట్టి పువ్వు"పుస్తకావిష్కరణ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 3:**

ఈనెల 16న ఆదివారం సాయంత్రం ఖమ్మం లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో "మట్టి పువ్వు"పుస్తకావిష్కరణ సభ జరుగుతుందని "ప్రజా సంస్కృతి"ద్వైమాసిక సాహిత్య పత్రిక ఎడిటర్ ఎన్.అరుణ సోమవారం విలేకరులకు తెలిపారు. ప్రముఖ రచయిత,కవి, సీనియర్ పాత్రికేయులు ఎన్.తిర్మల్ రచనల్లో14వ పుస్తకంగా విశిష్ట రచన,స్వీయ వచన సంపుటి "మట్టిపువ్వు"పుస్తకంగా రూపుదిద్దుకున్నదని పేర్కొన్నారు.164పేజీల పుస్తకంలో 30 అంశాలతో కూడి సమకాలీన సామాజిక వాస్తవికత అంశాలకు అద్దం పట్టేదిగా పుస్తకం ఉంటుందని ఆమె వెల్లడించారు.16న జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో జరిగే పుస్తకావిష్కరణ సభకు ప్రముఖ కథా రచయిత సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహిస్తారని, ప్రఖ్యాత సాహితీవేత్త ప్రొ.జయదీర్ తిరుమల రావు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.సభలో ముఖ్య అతిథులు గా తెలంగాణా సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, ప్రముఖ రచయిత జీవన్, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, సిపిఐ యంయల్,మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అవునూరి మధు, ఆత్మీయ అతిథులుగా సాహితీ స్రవంతి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కపిల్ రాంకుమార్, వికాస వేదిక జిల్లా కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్,ఆప్ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు, ప్రముఖ రచయిత సిహెచ్ ఆంజనేయులు,పుస్తక రచయిత ఎన్.తిర్మల్ తదితరులు ప్రసంగిస్తారని ఆమె తెలిపారు.పుస్తకావిష్కరణ కార్యక్రమం లో పలువురు రచయితలు, కవులు, కళాకారులు,శ్రేయోబిలాషులు, సాహిత్య అభిమానులు పాల్గొనిజయప్రదం చేయాలని కోరారు.

# బీరంగూడ కొండ పై 2 కోట్లనిధులతో అయ్యప్పస్వామిదేవాలయనిర్మాణం

సోమవారం స్థానిక ఎమ్మెల్యే

గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన

అయ్యప్ప మాలధారులు పెరగడం తో గుడినిర్మాణం అనివార్యమైంది

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

సోమవారం పటాన్ చెరువు ప్రాంతం బీరంగూడ కొండ పై నూతన అయ్యప్ప స్వామి దేవాలయం శంకుస్థాపన స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేసినట్లు గురుస్వాములు అమీన్ పూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, గురు స్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డిలు తెలిపారు. కొండ పై వెంకటేశ్వర స్వామి ఆలయం పక్కన సుమారు 2 కోట్ల భక్తుల, దాతల నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్వామి దేవాలయ శంకుస్థాపన ఎమ్యెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసినట్లు అమీన్ పూర్ మునిసిపల్ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, గురుస్వామి రమా సంజీవరెడ్డిలు తెలిపారు. బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట ఓఆర్ఆర్ వరకు నూతన కాలనీలు రావడం, జన సంద్రత పెరగడం దానికి తోడు అయ్యప్ప మాల ధారులు పెరగడంతో బీరంగూడ ప్రాంతంలో అయ్యప్ప స్వామి దేవాలయం అనివార్యమైందని అన్నారు. అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం నూతన దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, కేకే ఆర్ఎస్ ఫౌండర్ గురుస్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉపకరణాలు సహాయ పరికరములు ఉచిత పంపిణీ కి అర్హులైన వారి ఎంపిక కోసం క్యాంపులు

అలింకో సంస్థ ఏడిఐపి మరియు ఆర్బిఐ పథకం ద్వారా

బోయినపల్లి మండల కేంద్రంలో క్యాంపు నిర్వహణ

డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మిరాజాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని దివ్యాంగులకు ఉపకరణాలు మరియు మరియు సహాయ పరికరములు ఉచిత పంపిణీ చేయుటకు అర్హులైన వారి ఎంపిక కొరకు క్యాంపులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వేములవాడ శాసనసభ్యులు విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అలింకో సంస్థ ఏడిఐపి మరియు ఆర్బిఐ పథకం ద్వారా దివ్యాంగులకు తెలంగాణ వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ సంయుక్తంగా భాగస్వామ్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు మరియు వయోవృద్ధులు ఉపకరణాలు మరియు సహాయక పరికరాలు గుర్తింపు కోసము బోయినపల్లి మండలంలో క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు దాదాపు 400 మంది హాజరై వారి పేర్లను నమోదు చేసుకుని అర్హత గల పరికరా కోసం దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ పి లక్ష్మిరాజాం ఎంపీడీఓ జయశిలా సీడీపీఓ సౌందర్య ఏసీడీపీఓ సుచరిత మరియు ఆలంకో సిబ్బంది. మండల్ సూపర్వైజర్లలు నిర్మల, శంకరమ్మ, అంగన్వాడీ టీచర్లు డీ హబ్ సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పుష్పలత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఈనెల 15న ఏర్పాటు చేసే స్పెషల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పుష్పలత అన్నారు. సోమవారం వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు హాల్లో లోక్ అదాలత్ పై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ చేయబడే కేసులను న్యాయవాదులు పోలీసులు గుర్తించి లోక్ అదాలతో కేసులు పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాధిక జైస్వాల్, వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం పట్టణ రూరల్ సిఐలు వీరప్రసాద్ శ్రీనివాస్ పలు పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ఓ లు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




# కార్తీక సోమవారం సందర్భంగా

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామికి విశేష

కార్తీక మాస అభిషేకాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఎస్ ఆర్ ఆర్ తోట కరిమాబాద్ వరంగల్ లో విశేష కార్తీకమాస 2వ సోమవారం ప్రదోష సమయంలో అభిషేకం అర్చన నిర్వహించారు ఈ అభిషేక కార్యక్రమంలో భారీ సంఖ్య లో భక్తులు పాల్గొనీ అభిషేక కార్యక్రమాన్ని తిలకించారు.



# శ్రీ భద్రకాళి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా కార్తిక దీపోత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ భద్రకాళి దేవస్థానంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ మంత్రి కమీషనర్, దేవాదాయ శాఖ వారి ఆదేశముల మేరకు దేవాలయములో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. భద్రేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. అందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమముల లో భాగంగా కూచిపూడి నృత్యం కర్ణాటక సంగీతం ఏర్పాటు చేయబడ్డాయి. అనంతరం దేవాలయమును సందర్శించిన నారీమణులకు వాయినములు అందచేశారు. ఈ కార్యక్రమంలోభక్తులు మరియు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవ ట్రస్ట్ వాళ్ళు పాల్గొన్నారు.



# చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతులకు 50 లక్షల పరిహారం అందజేయాలి

క్షతగాత్రులకు 25 లక్షల రూపాయల పరిహారం అందజేయాలి

బహుజన స్టూడెంట్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు

డాక్టర్ కత్తి వీరన్న

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**నవంబర్ 3**




మునగాల: చేవెళ్ల మండలం మీర్జాగూడ రోడ్డు ప్రమాదంలో 21 మంది మృతి చెందడం పై బహుజన స్టూడెంటు ఫెడరేషన్ రాష్ట్రఅ ధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు, ఆయన మాట్లాడుతూ, తక్షణ మేగాయపడిన వారికి ప్రభుత్వం పూర్తిగా వైద్య ఖర్చులు భరించాలని, మృత్యువుల కుటు ంబాలకు 50 లక్షలు, క్షతగాతులకు 25 లక్షల పరిహారాన్ని అందజేయాలని వారు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు, ఈసందర్భంగా చనిపోయిన కుటుంబాల వారికి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలియజేశారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారంవరంగల్ తూర్పు నియోజకవర్గం లో భాగంగా బజ్జూరి శ్రవణ్ కుమార్ నూతన గృహప్రవేశంలో పాల్గొని యజమాని కి శుభాకాంక్షలు తెలిపిన. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఈ శుభకార్యంలో చిట్టి మల్లె శీను, దేవా, అరుణ్ ,బాబు, తోట పూర్ణచందర్, అప్పని ఉదయ శంకర, యనమనపల్లి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారం గీసుగోండ మండలం నంద నాయక్ తండ దశ్రు తండా గ్రామపంచాయతీ పరిధిలోని సింగ్య తండ గ్రామాల్లో గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మరియు విద్యుత్ లైన్ లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విద్యుత్ సౌకర్యం కీలకమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు.మండల కేంద్రలో 2012 ఇండ్లకు,9 ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ సరఫరా అందనుందని తెలిపారు.



# చనిపోయిన మహిళ కార్మిక కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిలి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "వెంకట రమన లామినేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ లో సోనీ కుమారి అనే కార్మికురాలు గత పదిహేను రోజుల నుంచి కంపెనీ లో పనిచేసేవారు. రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా అకస్మాత్తుగా సోనీ కుమారి కార్మికురాలు మీద మిషన్ పడి మరణించడం జరిగింది.. సోనీ కుమారి మరణించడం పట్ల భర్త రాజ్ కుమార్ వాళ్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.. కంపెనీ యజమాన్యం భర్త రాజ్ కుమార్ పట్ల నిర్లక్ష్యం చేస్తూ కుటుంబానికి అండగా నిలవాల్సిన యజమాన్యం పట్టించుకోకపోవడంతో, సోనీ కుమారి కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక మనకు ఎవరైతే న్యాయం చేస్తారని... తోటి కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "వెంకటరమణ లక్ష్మీ నేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలు మార్లు చర్చించి, సోనీకుమారి కార్మికురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం మొత్తం 5,00000/- (ఐదు లక్షల) రూపాయలు, అలాగే అంతిమక్రియలకి 75 వేల రూపాయలు... మొత్తం కలిపి భర్త రాజ్ కుమార్ కి (5లక్షల 75 వేల) రూపాయలు ఇప్పించడం జరిగింది... చనిపోయిన కార్మికురాళ్ళ భర్త మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రగడ్డ డివిజన్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాదయాత్ర సక్సెస్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్, జయంతి నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాలలో బిజెపి జూబ్లీహిల్స్ అసెంబ్లీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తరుపున ప్రచారంలో భాగంగా సోమ వారం రోజున కేంద్రమంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాద యాత్రలో ఆయన ప్రజలతో నేరుగా సంభాషిస్తూ, ప్రాంతీయ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పాద యాత్ర సందర్భంగా ప్రజలు భారీగా పాల్గొని హర్షధ్వానాలు చేశారు. మహిళలు, యువత, వృద్ధులు అందరూ జై శ్రీ రామ్ నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ప్రాంతమంతా బీజేపీ జెండాలు, బానర్లు, నినాదాలతో నిండిపోయింది. ప్రజల్లో బీజేపీ పట్ల విశ్వాసం మరింత పెరిగిందని, అభివృద్ధి కోసం బీజేపీనే తమ ఆశాదీపంగా ప్రజలు భావిస్తున్నారని స్థానిక కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల సారంగపాని , యర్రబల్లి ప్రదీప్ రావు , కనకట్ల హరి , సాయిదత్ వారి టీమ్ సభ్యులు, గూడూరు శ్రీధర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి , మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత, రాజీవ్ నగర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ నర్సింహారావు , శక్తి కేంద్ర కోఆర్డినేటర్ నీలం శ్రీనివాసు రాజు , రాజేష్ వారి టీమ్ సభ్యులు, 85 నుండి 90 బూత్ అధ్యక్షులు రాజు, జ్యోతి, రీనా, వంశీ, భానుప్రసాద్ , అలాగే బూత్ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాజు మాట్లాడుతూ ఈరోజు జరిగిన పాదయాత్రలో ప్రజల నుండి వచ్చిన అపారమైన స్పందనతో బీజేపీ అభ్యర్థి విజయం ఖాయమని నమ్మకం కలిగిందని, ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో మియాపూర్ టీమ్ నుండి సీనియర్ పార్టీ నాయకులు నల్లూరి పట్టాభిరామ్ , పొలిటికల్ అనలిస్ట్ కన్నికంటి ప్రభాకర్ , మియాపూర్ మీడియా కన్వీనర్ నరేష్ , మాధవి , చౌదరి , సందీప్ , కృష్ణ , రమేష్ పాల్గొన్నారు. రాజు టీమ్ సభ్యులు జ్యోతి , అంజలి , దివ్య , రీనా, వంశీ , భానుప్రసాద్ బూత్ స్థాయిలో చురుకైన పాత్ర పోషించి పాదయాత్రను ఇంటి ఇంటికి బిజెపి ప్రచార కార్యక్రమంను విజయవంతం చేశారు.



# ప్రభుత్వ భూముల కబ్జాల పై బి ఆర్ ఎస్ నాయకుల నిరసన హాస్యాస్పదం

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ప్రభుత్వ భూముల కబ్జా పై నిన్న బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు నిన్న పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసారని దాన్ని హైడ్రా పట్టించుకోవట్లేదని నిన్న నిరసన చెయ్యడాన్ని సిపిఐ గా ఆస్వాదిస్తున్నామని కానీ ఆక్కడే కాకుండా గత ప్రభుత్వ హయాంలో బి ఆర్ ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,వారి అండతో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యాయని వాటి పైన కూడా మాట్లాడాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శి స్వామిలు షాపూర్ నగర్ ఏఐటీసీ కార్యాలయంలో నేడు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు చిత్తశుద్ధితో ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు పనిచేయాలని కేవలం వ్యక్తిగతంగా లేక రాజకీయ ప్రచారం కోసం మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటారని ఇది దొంగలే దొంగలు అన్నట్టు ఉన్నదని కావున గత ప్రభుత్వ హాయంలో ఈ ప్రభుత్వ సహాయం లో జరుగుతున్న అక్రమాలపైన కూడా పోరాటం చేయాలని అన్నారు. హైడ్రాధికారులు కూడా స్పందించి గతంలో కూర్చున్న చోట్ల మల్ల నిర్మాణం జరుగుతున్నాయంటే వాటి వెనకాల గల కారణాలను ప్రజలకు వివరించాల్సినటువంటి బాధ్యత హైడ్రా కమిషనర్ రంగనాథ్ పైన ఉన్నదని, కుత్బుల్లాపూర్ లో పరికిచెరువు, చింతలచెరువు, ఏపీ ఎస్ ఎఫ్ సి భూములు, జగద్గిరిగుట్ట లక్ష్మీ నరసిం హస్వామి ఆలయ భూములు రక్షిస్తామని కూల్చివేతలు చేస్తామని చెప్పి నేడు పేద ప్రజల వద్దకు మాత్రమే వెళ్లి ఉన్న వాళ్ల అక్రమ నిర్మాణాలపై పోవట్లేదని, గతంలో కూర్చున్న చోట నేడు మళ్లీ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని కాబట్టి హైడ్రా వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కుత్బుల్లాపూర్ లో ప్రైవేట్ కాలేజీలు నిరవధిక బంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కాలేజీలు నేటి నుండి నిరవధిక బంద్ ప్రారంభించాయి. ఈ నిర్ణయాన్ని తెలంగాణ ప్రైవేట్ కాలేజీల సంఘం ( ఎఫ్ ఎ టి హెచ్ ఐ ) ప్రకటించింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పలు కాలేజీలు ఈ బంద్‌లో భాగంగా తరగతులు నిలిపివేశాయి. వాటిలో భాగ్యరధి డిగ్రీ కాలేజీ (చింతల్), రాయల్ డిగ్రీ కాలేజీ, క్యాపిటల్ డిగ్రీ కాలేజీ, వంటి విద్యాసంస్థలు పాల్గొన్నాయి. కాలేజీ నిర్వాహకులు పేర్కొన్నదేమిటంటే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు 10,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదు. ప్రభుత్వం తక్షణం కనీసం 50% అంటే 5,000 కోట్లు వెంటనే విడుదల చేయాలని, మిగిలిన 50% మొత్తాన్ని మార్చి 31, 2026లోపు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రీయింబర్స్‌మెంట్ అడిగితే విజిలెన్స్ తనిఖీలతో బెదిరించడం సరైన పద్ధతి కాదని కాలేజీ నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి, అలాగే వేలాది ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, రాష్ట్ర విద్యా రంగ భవిష్యత్తును రక్షించాలని వారు కోరారు. ఈ బంద్ కార్యక్రమం లో భాగ్యరధి డిగ్రీ కాలేజీ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్,రాయల్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్ రమేష్ బాబు, భాగ్యరధి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ కె. నవీన్ రాజ్,కాలేజీల లెక్చరర్లు మరియు నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీ మర్కట శివలింగ ప్రతిస్థాపన మహోత్సవము మరియు అయ్యప్ప పూజా కార్యక్రమంలో పాల్గొన్న

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ బొడ్డురాయి వద్ద శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ మర్కట శివలింగ ప్రతిస్థాపన మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ లింగ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం బౌరంపేట్ లోని కీర్తి హెూమ్స్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలాలో తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# సుమారు 70 గజాల స్థలంలోనే 3 అంతస్తుల అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్ పై పిర్యాదు..

## అక్రమ నిర్మాణం వెంటనే తొలగించాలని డిమాండ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్, చందానగర్ సర్కిల్ మున్సిపల్ కార్పోరేషన్ కు హఫీజ్ పేట్ డివిజన్లోని మదీనగూడ గ్రామంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని పిర్యాదు చేశారు. వివరాల లోకి వెళితే చందానగర్ సర్కిల్ పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్లో గల మదీగూడ గ్రామంలో ఏకర్సెక్షన్ కాలనీకి ఆనుకొని ఉన్న ఆర్కేడో ఇంపీరియో అనే అపార్ట్మెంట్ ముందు సెట్బ్యాక్ కోసం అపార్ట్మెంట్ వాసుల కోసం వదిలేసిన సుమారు 70 గజాల స్థలంలో ఓ వ్యక్తి. 3ఫ్లోర్ల కమర్షియల్ కాంప్లెక్స్ అక్రమంగా నిర్మిస్తున్నాడు. ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరుతూ వినతి పత్రం ను డిప్యూటీ కమిషనర్ శశిరేఖ కు అందజేశారు. తగు చర్యలు తీసుకోని ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించకపోతే గ్రామస్తులం కలిసి చందానగర్ సర్కిల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ముద్దంగుల మల్లేశ్ శేరిలింగంపల్లి బి.సి. జాక్ నాయకులు లిఖిత పూర్వక పిర్యాదు చేశారు.




# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా "దేవకి కన్సల్టెన్సీ " అబ్రోడ్ జాబ్స్ ఎడ్యుకేషన్ పనిచేయాలి

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 -జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని గార్డెన్ బస్తీలో ఉప్పల హరి వేణు గోపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "దేవకీ కన్సల్టెన్సీ అబ్రోడ్ జాబ్స్ ఎడ్యుకేషన్" మరియు "దేవకీ ఇన్ఫ్రా సర్వీస్" మరియు "దేవకీ పార్లర్" కార్యాలయాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా "దేవకి కన్సల్టెన్సీ " అబ్రోడ్ జాబ్స్ ఎడ్యుకేషన్ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, గార్డెన్ బస్తీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నీరుడు రాజేష్, సలహాదారులు జి. సత్యనారాయణ, కాలనీ వాసులు నర్సింగ్ రావు, ఉమామహేశ్వర్, ఎం.శ్రీనివాస్, సిహెచ్. సురేష్, సందీప్, భరత్, సాయి, మహేశ్వర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు నల్ల ప్రసాద్, కుంట వేణు, నల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహా పునః ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ గ్రామంలో శ్రీ గణేషస సుబ్రహ్మణ్య సహిత ఉమారామ లింగేశ్వర దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో హాజరైన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిెండ్డిముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు మంత్రోచ్చరణతో భూపతి రెడ్డి గారిని ఆశీర్వదించడం జరిగింది మరియు కమిటీ సభ్యులు భూపతి రెడ్డి గారిని మెమెంటో తో సత్కరించినారు.



# దేవాలయ సందర్శనతో కార్యసిద్ధి లభిస్తుంది

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట గ్రామంలోని శ్రీ గణేశ, సుబ్రహ్మణ్య సహిత మరకత ఉమా రామలింగేశ్వర దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఉమా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేవాలయ సందర్శనతో కార్యసిద్ధి, చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. నీటితో అభిషేకం నిర్వహించినంత మాత్రాననే వరాలనిచ్చే దైవం ఉమా రామలింగేశ్వర స్వామి అని స్వామివారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన

## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసనసభ్యులు కాలే యాదయ్య, రాంమోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి మరియు కుమార్తె గడ్డం శ్రీ అనన్య తో కలిసి బస్సును టిప్పర్ లారీ ఢీకొన్న సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ అధికారులను అడిగి దుర్ఘటన వివరాలను తెలుసుకున్నారు.

**ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ....**

ఉదయం మీర్జాగూడ వద్ద బస్సును టిప్పర్ లారీ ఢీకొన్న ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు, తీవ్రంగా గాయపడిన వారిని హైదరాబాద్ కు తరలించడం జరిగింది. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , రాష్ట్ర పరిశ్రమలు, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతి చెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ తరుపున 7 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 2 లక్షల రూపాయలు నష్ట పరిహారం ప్రకటించింది. హైదరాబాద్ బీజాపూర్ హైవే లో భాగమైన పోలీసు అకాడమీ నుండి మన్నెగూడ వరకు ఉన్న జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసి, టెండర్ ప్రాసెస్ పూర్తి చేసినా గత ప్రభుత్వం పదేళ్లు నిర్లక్ష్యం చేయడం కారణంగానే



రోడ్డు విస్తరణ జరుగలేదు. ఈ రోడ్డు పనులు ప్రారంభించాలని నేను రెండు సార్లు ఢిల్లీ వెళ్లి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రోడ్డు విస్తరణకు సంబంధించి కొంతమంది ప్రకృతి ప్రేమికులు చెట్లను తొలగించవద్దంటూ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశారు. అందుకే పనులు ఆలస్యం అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కృషితో గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు పరిష్కారం అయింది. మూడు రోజుల నుండి పనులు మొదలయ్యాయి. రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయించి సాధ్యమైనంత వరకు ఏడాది కాలంలోనే అందుబాటులోకి తెస్తాం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను.

# మృతుడి కుటుంబానికి సాయినందన్ ముదిరాజ్ ఆర్థికసాయం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపి రెడ్డి కాలనీలో నివాసం ఉండే మురుగేష్ అనే వ్యక్తి ఆకస్మికంగా మరణించాడు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్ మరణించిన వ్యక్తి కుటుంబానికి ముదిరాజ్ సంఘం తరపున మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, కృష్ణ, నాగరాజు, వినోద్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## - 12 మందికి పైగా మృతులు తాండూరు వాసులే
## - ?ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కా చెల్లెలు
## - ?శోక సముద్రంలో తాండూరు

**తాండూరు,నవంబర్3 నీలగిరివార్త :**

చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో 12 మందికి పైగా మృతులు తాండూరు వాసులే ఉన్నారు. ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కా చెల్లెలు దుర్మారణం చెందారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. మృతుల్లో ఆర్టీసీ బస్సు, లారీ డ్రైవర్‌తో పాటు పురుషులు, 12 మంది మహిళలు, ఓ చిన్నారి కూడా ఉన్నారు. ఈ దుర్ఘటనలో దురదృష్టవశాత్తు తాండూరుకు చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఒకేసారి దుర్మరణం పాలయ్యారు. తాండూరు పట్టణంలో గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ కుమార్తెలు అనూష, సాయిప్రియ, నందిని కలిసి తాండూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టిస్తోంది. వారి మృతదేహాలను చూసిన తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ బోరున విలపిస్తున్నారు. ఆ హృదయ విదారక దృశ్యాలు చూసిన తాండూరు పట్టణమంతా శోకసంద్రంలో మునిగింది. తాండూరుకు చెందిన 12 మందికి పైగా ప్రమాదంలో మృతి చెందడంతో అయ్యో పాపం అంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు మీర్జాగూడ ప్రమాదంపై హుటాహుటిన తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మృతుల కుటుంబాలకు రూ.7 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ వీప్ మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు యాదయ్య, రాం మోహన్ రెడ్డి, మాజీ మంత్రి సబితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, నేతలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులు కళ్ల





ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కా చెల్లెలు మృత దేహాల వద్ద రోదనలు

ముందే మృతి చెందడంతో చిన్నారులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. మృతి చెందిన వారిలో చిన్నారులు కూడ ఉండటంతో పలువురు కంట నీరు పెట్టారు. ఘోరంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం జరగడంతో చూసిన వారు జీర్ణించుకోలేకపోతున్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మానవతా దృక్పథంతో మృతుల కుటుంబాలకు రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అదే విదంగా ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కా చెల్లెలు దుర్మరణం చెందిన కుటుంబానికి తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేసే కార్మికుల పి ఎఫ్ వివరాలు తెలపాలి

## ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల మరియు ఉద్యోగాల పిఎఫ్ లో జమాయినా వాటి వివరాలు తెలపాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం మాట్లాడుతూ గ్రామ పంచాయితీగా ఉన్నపుడు పిఎఫ్ పాసుబుక్లు ఇచ్చే వారు అందులో అని వివరాలు ఉండేవి. ఇప్పుడు ఆన్లైన్ అయినా తరువాత కార్మికులకు పిఎఫ్ సంబందించిన ఎలాంటి వివరాలు అందుబాటులో లేవు అని గుర్తు చేశారు. అందుకే ప్రతి మూడు నెలలకి పిఎఫ్ వివరాలు నోటిస్ బోర్డు పై పెట్టాలని తద్వారా కార్మికులకు పిఎఫ్ వివరాలు అందుబాటులో ఉంటాయి అని వారు సూచించారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్, యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే చేవెళ్లలో రోడ్డు ప్రమాదం

## -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్

**తాండూరు, నవంబర్ 3 నీలగిరివార్త:**

తాండూరు నుండి బయలుదేరిన బస్సు చేవెళ్ల సమీపంలో కంకర లోడుతో వస్తున్న లారీని ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందిన వెంటనే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్, తాండూరు నాయకులు కృష్ణ ముదిరాజ్, బంటారం భద్రేశ్వర్, సందీప్ కుమార్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశం అంతా మృతదేహాలతో, బంధువుల రోదనలతో హృదయ విదారకంగా మారింది. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. ఈ రోడ్డు చాలా ప్రమాదకరంగా ఉందని, వంకరలతో నిండిపోయిందని మేము ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. రోడ్డు విస్తరణ, పునరుద్ధరణ చేయమని విజ్ఞప్తి చేశాం. కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి,అన్నారు. మొన్న ఆలూరు గేటు వద్ద జరిగిన ప్రమాదం మరువకముందే నేడు మళ్లీ ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారక విషయం. తాండూరు%-%హైదరాబాద్ రహదారి 100 కిలోమీటర్లలో 120 మలుపులు ఉండటం ప్రమాదాలకు ప్రధాన కారణం. ప్రతి నెలా పది మందికి పైగా ఈ రోడ్డుపై ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఈ రోడ్డు విస్తరణ పనులు తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో తాండూరు నియోజకవర్గానికి చెందిన తొమ్మిది మంది



సంఘటన స్థలాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు రమేష్ కుమార్

మృతి చెందారు. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, గాయపడిన వారిని వికార్ష్‌బాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రమేష్ కుమార్ అక్కడికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, గాయపడిన వారిని ఆసుపత్రిలో చూశారు. వైద్యులతో మాట్లాడుతూ తక్షణం సముచిత వైద్యం అందించాలని కోరారు. ఈ రాష్ట్రప్రభుత్వం ముగ్గురు తో కూడిన దర్యాప్తు కమిటీ ని వేయడ జరిగింది. అదే సమయంలో అక్కడకు వికారాబాద్ ఆసుపత్రి కి వచ్చి న కమిటీ సభ్యులు తో మాట్లాడు తూ ఇక్కడ సరైన సదుపాయాలు లేవని కాళ్ళు, చేతులు విరిగిన వారికీ ఆపరేషన్ చేయడంలో ,వైద్యం అందించడం లో కూడా జాప్యం జరుగుతుంది ఎందుకని ప్రశ్నించడం జరిగిందన్నారు.

# రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ ఘోర రోడ్డు ప్రమాదం

## క్షతగాత్రులను వెంటనే ఆదుకోవాలి నవాబుపేట మండల ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



చేవెళ్ల మిర్జాగూడ దగ్గర తాండూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా కంకరలోడుతో వస్తున్న టిప్పర్ బస్సును ఢీ కొట్టడంతో ప్రమాద స్థలంలోనే 19మంది ప్రయాణికులు మరణించారుమిగతా 40 మందికి పైగా గాయాలతో కొట్టు మిట్టాడుతూన్న క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పటల్ మహేందర్ రెడ్డి హాస్పిటల్ కూ తరలించి చికిత్సను అందిస్తూ! విషమంగా ఉన్న వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించడం జరిగిందిమృతుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు తాండూరు వికారాబాద్ ప్రాంత వాసులే ఉన్నారుఈ దుర్ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల నిక్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనిమృతులకు నా ప్రగాఢ సానుభూతి వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటూ.

# చేవెళ్ల ఆర్టీసీ బస్సు లారీ ప్రమాదం జరగడం"విషాదకరమైన ఘటన...
# మృతుల కుటుంబ సభ్యులకు సంతాపం..

## సామాజిక కార్యకర్త గంధం సైదులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**నవంబర్ 3**

మునగాల: చేవెళ్ల ఆర్టీసీ బస్సు లారీ ప్రమాదం జరగడం విషాదకరమైన సంఘటన. ఈప్రమాదంలో బస్సులో ఉన్న సుమారు 20 మందికి పైగా చనిపోవడం బాధాకరం. ఒకే ఫ్యామిలీకి చెందిన ఇద్దరు, ముగ్గురు తో పాటు మూడు నెలల పసికందు, 15 నెలల పసికందు లు తల్లితో పాటు చనిపోవడం బాధాకరం. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ప్రజలు నిబంధనలు పాటించకపోవడం శోచనీయం. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, అతివేగం డ్రైవింగ్ లో నిర్లక్ష్యం కారణంగా ఎంతోమంది ప్రమాదాల గురై కడుపు కోతను మిగులుస్తున్నారు. కుటుంబ పెద్దను, కన్న కొడుకులను కోల్పోయి కుటుంబ సభ్యులు అనాధలవుతున్న పరిస్థితి తరచూ చూస్తున్నాం. ముఖ్యంగా మైనర్లతో వాహనాలు నడిపించడం తల్లిదండ్రులకు సంతోషమనిపించడం కొన్ని విషయాల్లో వివిధ పనుల్లో వారు తోడ్పాటునంది స్తున్నారన్న మీ మాంసలో ఉండి గర్వపడుతున్నారు. ఇంటి నుంచి డ్రైవర్గా వెళ్లిన భర్త లేదా కొడుకులు విధి నిర్వహణలో ఎలా ఉంటున్నారో తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉంది. ఈరోజు చేవెళ్లలో మద్యం తాగి టిప్పర్ నడుపుతున్న డ్రైవర్ ఆ మత్తులో బస్సును ఢీ కొట్టిన సంఘటనే మనకి ఒక ఉదాహరణ. చనిపోయిన తర్వాత బాధపడి ఉపయోగం లేదు. ఇకనైనా బాధ్యతతో రోడ్డు భద్రత నియమాలను పాటించే విధంగా మన మందరం మన పిల్లలకు, మన కుటుంబ సభ్యులకు తెలియజేసి ప్రమాదాల నివారణకు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను. ప్రమాదంలో చనిపోయిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియపరుస్తూ పేద కుటుంబాలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ప్రతి ఒక్కరిని కోరుకుం టున్నాను. అని సామాజిక కార్యకర్త,గంధం సైదులు, తెలిపారు.

# చేవెళ్ల లో ఘోర రోడ్డు ప్రమాదం.. భీమ్ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంపై చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని వారి కుటుంబాలకు ఆభగవంతుడు మనోధైర్యాని ఇవ్వాలని కోరారుబస్సు ప్రమాదంపై విచారణకు ఆదేశించిన తెలంగాణ ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్?గ్రేషియా.. క్షతగాత్రులకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం.మీర్జాగూడ బస్సు ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించింది...

# రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. శ్రీజ్యోతి భీమ్ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంపై రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీంభారత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకో వాలని వారి కుటుంబాలకు ఆభగవంతుడు మనోధైర్యాని ఇవ్వాలని కోరారుబస్సు ప్రమా దంపై విచారణకు ఆదేశించిన తెలంగాణ ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్?గ్రేషియా.. క్షతగాత్రులకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం..మీర్జాగూడ బస్సు ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించింది...



# వినతి పత్రం అందజేత

**నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 03:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సాధన సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కువినతి పత్రంఅందజేశారు ఈసందర్భంగా డి.ఎస్.పిజిల్లా కార్యదర్శి ఇరిగి సుధాకర్ మహారాజ్ మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్స్ విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థలో రిజర్వేషన్స్ పెంచాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షసమావేశం నిర్వహించి కేంద్రం పై ఒత్తిడి చేసి 9వ షెడ్యూల్ లో చేర్చి అమలు చేయాలనిఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మండలనాయకులు చిరంజీవి,రమేష్,శివ తదితరులు పాల్గొన్నారు.



## ఒక ఆడపిల్లని చంపినట్లయితే ఎన్నో బంధాలను చంపినట్లే: సిడిపిఓ రేఖల మమత

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 3**

మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత ఆదేశానుసారం సోమవారం గూడూరు అంగన్వాడి సెంటర్ లో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ రాధిక మాట్లాడుతూ గ్రామంలో ఎవరు కూడా శిశు విక్రయాలు చేయొద్దని, బాల్యవివాహాలు చేయొద్దని, పిల్లలు లేనివారు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని, మొదటిసారి లేదా రెండవసారి ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు గృహ సందర్శన చేసి ఆడపిల్లలను భారంగా భావించవద్దు అని., అలాగే కిశోర బాలికలు స్కూల్ డ్రాప్ అవుట్ ఎవరు కావద్దని తెలియ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, కిష్టమ్మ,ఆయమ్మ రాములమ్మ, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు




# వృద్ధాశ్రమంలో అన్నదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

నార్కట్ పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ప్రజ్ఞాపురం ప్రసాద్ తృతీయ వర్ధంతి సందర్భంగా సోమవారం దేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధ శరణాలయంలో వృద్ధులకు వెజిటేబుల్ బిర్యాని అందజేశారు . ఈ సందర్భంగా బావ సుంకర కరుణాకర్ అక్క పల్లవి లు మాట్లాడుతూ తన భావమరిది జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం వృద్ధులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడలు వర్షిత, అల్లుడు శ్రీ చరణ్, వృద్ధాశ్రమ మేనేజర్ పగిడిమర్రి జానకి, తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా సుంచు విజయ్ మాదిగ

**మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 4**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ టి అధ్యక్ష ఎన్నిక నిర్వహించడం జరిగినది మండల పరిధిలో నీ చిన్ననేమిల లో సోమవారం మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాలమేరకు రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం చిన్ననెమల గ్రామనికి చెందిన సుంచు విజయ్ మాదిగ ను సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ వినతి పత్రం జారీచేయడం జరిగింది ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం తో ఈ కీలకమైన జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు జాతిరీత్య జాతి ప్రయోజనాలకోరకు మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ లో బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగుతానని అలాగే భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడిని ఖండిస్తూ నవంబర్ 20న న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరగబోయే హాలో దళిత చలో ఢిల్లీ మహాసభను జయప్రదం చేయుటకు జన సమీకరణ ను మరియు తరలించే బాధ్యతను తీసుకొని ముందుకు సాగుతానని అన్నారు ఈ కార్యక్రమంలో అంజపల్లి జగదీష్ సూరారపు అవిలేను సంచు గోపయ్య ఎడవెల్లి సంతోష్ సుంచు అవిలయ్య చుంచు మధు సూరారపు మధు సతీష్ చాగంటి మనోజ్ చాగంటి రాములు అంజెపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



# మణిముఖర జ్యుయలరీ షాప్ ప్రారంభం

**ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి, జ్యోతి ప్రజ్వలన చేసిన సినీ నటి,జబర్దస్త్ ఫేమ్ అనసూయ భరద్వాజ్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేటలో మణిముఖర జ్యువెలర్స్ను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన జబర్దస్త్ షో, పుష్ప మూవీ ఫేమ్ అనసూయ. ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. షాప్లోని నగలను పరిశీలించిన అనంతరం అనసూయ మీడియాతో మాట్లాడారు. నాణ్యమైన ఆభరణాలు వినియోగదారులకు అందించి వారి మనసులను గెలుచుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. నమ్మకంతోనే వ్యాపారాలు ముందుకు సాగుతాయని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రాజధానిని తలదన్నేలా కార్పొరేట్ స్థాయిలో జ్యువెలర్స్ షాప్ను ఏర్పాటు చేసిన తెడ్ల కిషోర్, ఉమ మహేశ్వరి, వారి కుమారుడు సాయి కిరణ్, చాందినీని, సుహాస్, సంతోషి లను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా సాయి సంతోషి జ్యువెలర్స్ ద్వారా వినియోగదారుల మనసులు గెలుచుకున్న వారు, నూతనంగా ప్రారంభించిన మణిముఖర జ్యువెలర్స్ తో తమ వ్యాపార పరంపరను కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ ఫ్లోర్





లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింతమళ్ళ రమేష్, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షులు దారావత్ వీరన్న, జ్యువలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్, కోశాధికారి బూర్లే మధు, ముప్పారపు బాబురావు, ముప్పారపు నాగేశ్వర్ రావు, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్, గుండా శ్రీధర్, బ్రహ్మ దేవర సోమయ్య,కక్కిరేణి ప్రసాద్, మరియు పట్టణ ప్రముఖులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియచేశారు

# మెడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సోమవారం , మంగళవారం రెండు రోజులపాటు నిర్వహించే మెడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులచే చేసిన స్టాల్స్ విక్షించారు. ఈ స్టాల్స్ లలో సి పి ఆర్ , శరీర బాగాల పని విధానం, దోమల ద్వారా వ్యాపించే రోగాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఎగ్జిబిషన్ ద్వారా ప్రత్యక్ష వర్క్ షాప్ లు, క్లినికల్ ప్రదర్శనలు, వైద్య నిపుణలతో సంభాషణ, అత్యాధునిక ల్యాబ్ లు, మ్యూజియం సందర్శన, వైద్య విద్యార్థి జీవితం పై సీనియర్ వైద్యులు, ప్రొపెసర్లు లాంటి నిపుణుల ప్రసంగం, కెరియర్ గైడెన్స్ కు చెందిన నీట్ కు ఎలా సన్నదం అవ్వాలి,వైద్య విద్య అలాగే కెరియర్ అవకాశలపై మార్గదర్శకత్వం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, ఈ ఎగ్జిబిషన్ లో 8వ తరగతి నుండి ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థులు హాజరై పాల్గొని వాటిపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. మొదటి






రోజు మేడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని 1700 మంది సందర్శించినట్టు రెండవరోజు మంగళవారం ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి యువత తరలిరావాలని కళాశాల ప్రిన్సిపల్ జయలత తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జయలత, హాస్పటల్ సూపర్డెంట్ శ్రవణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, జీమియా, హెచ్ ఓ డి లు బాబురావు, కృష్ణయ్య, గురు రాజ్, శ్రీకాంత్, తరుణీ, గీత, ఈశ్వరమ్మ, రాధిక, యస్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో మంత్రి ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అసత్య ఆరోపణలు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్**

మునగాల: మసక బారిన తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో మంత్రి ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగి స్వప్నం ఉద్యోగం సంపాదించడమేనని,అన్ని అర్హతలు ఉండి కూడా హైదరాబాదు నగరంలో ఉద్యోగం దొరుకుతుందన్న ఆశ లేదు ఇటువంటి పరిస్థితుల్లో పట్టణాలు,గ్రామీణ ప్రాంత యువత ముంగిటికే హైదరాబాదులోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగమేళాలు నిర్వహిస్తూ దాదాపు 24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో డీట్,సింగరేణి కాలరీస్ లిమిటెడ్ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబు మేళ కార్యక్రమానికి సుమారు 25 వేల మంది యువత పాల్గొన్నారు. వీరిలో అర్హతలు ఉన్నవారికి అప్పటికప్పుడే అపాయింట్మెంట్ లెటర్లు ఇచ్చి నిరుద్యోగ యువతకు మార్గదర్శకుడు అయినాడు. అటువంటి ఉత్తమ్ దంపతులను విమర్శించే హక్కు మీకు లేదని అభివృద్ధి విషయంలో కోదాడ నియోజక వర్గంలో ఏ మారుమూల గ్రామానీ వెళ్ళిన ఉత్తమ్ దంపతులు చేసిన అభివృద్ధి కనబడుతుందని అన్నారు.కృష్ణాజిల్లాలో 811 టిఎంసిల్లో మెజారిటీ వాటాసాధించడం



కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషిని గుర్తించాలని అన్నారు.ఉత్తమ్ పద్మావతిల మానస పుత్రిక సన్న బియ్యం పథకం అని ఇది తెలంగాణ ప్రభుత్వంలో పెద్ద గేమ్ చేంజర్ గా మారిందని ఈ విషయం మాజీ ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలని అన్నారు మారుతున్న పరిస్థితుల కనుగుణంగా సివిల్ సప్లై సంస్థ బిజినెస్ మోడల్ నీ తయారు చేయవలసిన అవసరాన్ని మంత్రి అభిప్రాయపడ్డారని ఇది ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు, ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లాఅధికారప్రతినిధి మాతంగి బసవయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,మండల అధికారప్రతినిధి వేనపల్లి వీరబాబు, గన్న నరసింహారావు, తాడువాయి సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావ్, మునగాల గ్రామశాఖ అధ్యక్షుడు ఈదారావు కలకోవగ్రామశాఖఅధ్యక్షుడు పనస శంకర్, కాసర్ల వెంకట్, జిల్లెపల్లి శ్రీనివాస్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమ నిబంధల్ని పాటించాలి

**ప్రమాద రహిత ప్రయాణానికై వాహనదారులు కృషి చేయాలి. సి.ఐ. డి రామకృష్ణారెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన సమావేశం**

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: నవంబర్ 3**

మునగాల:రోడ్డుభద్రత చర్యలని మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు, జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ,రోడ్డుపై ప్రయాణం చేసే ప్రతి ఒక్క వాహనదారుడు మరియు ప్రయాణికుడు విధిగా పోలీస్ శాఖ సూచించిన ట్రాఫిక్ నియమ నిబంధనలను మరియు రోడ్డు భద్రత చర్యల్ని పాటించాలని తద్వారా తమతో పాటు తోటి ప్రయాణికులు, వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా క్షేమంగా తమ ఇంటికి చేరుతారని ఆయన అన్నారు, మండల పరిధిలోని జాతీయ రహదారిపై ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో వాహనదారుల అతివేగం మరియు నిర్లక్ష్యం మూలాన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగి ప్రమాద బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన తెలిపారు,కావున రహదారిపై ప్రయాణించే ప్రతి వాహన దారుడు వ్యక్తిగత బాధ్యతగా పోలీస్ శాఖ సూచనలను తప్పక పాటించాలని, ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు మరియు ఇతర వాహనాల్లో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదని,ఆటోలు మరియుఇతర వాహనాల్లో పరిమితికి మించి ఎక్కించుకోవద్దని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, సౌండ్ బాక్సులు భారీ శబ్దం చేసే లౌడ్ స్పీకర్లు వినియోగిస్తూ పాటలు వింటూ వాటి మోజులో పడి ప్రయాణం చేయవద్దని, మద్యం తాగి వాహనాలు నడపడం మైనర్లకు వాహనాలు ఇవ్వడం, చేయరాదని, ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండి, తమ యొక్క వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వేగ నియంత్రణ పాటిస్తూ సురక్షితమైన ప్రయాణంతో గమ్యం చేరేలా వ్యక్తిగత బాధ్యత వహించాలని ఆయన సూచించారు, ఈసందర్భంగా మండల పరిధిలోని జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరిగే బ్లాక్






స్పార్ట్స్ (ప్రమాద స్థలాలు) అయిన మాధవరం, మొద్దుల చెరువు, తాడువాయి, మునగాల, ముకుందాపురం, ఆకు పాముల, గ్రామాల ప్రజలతో రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సై బి ప్రవీణ్ కుమార్,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య,మరియు పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు,ట్రాక్టర్ డ్రైవర్లు,వివిధ గ్రామాల వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## ఎమ్మెల్సీనెల్లికంటి సత్యం

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 3:**

:భారీ వర్షాల కారణంగా పత్తి, వరి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు .సోమవారం చండూరు సిపిఐ కార్యాలయంలో జరిగిన మునుగోడు నియోజకవర్గ మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వర్షాలకు తడిసిన పత్తి మరియు ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అధికారులను కోరారు.తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత నిబంధన ప్రకారమే ఎకరాకు 12 క్వింటాల పత్తిని కొనుగోలు చేయాలని సి సి ఐ అధికారులను కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో నిర్వహించే సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియను ముందుకు తీసుకుపోయే క్రమంలో బిజెపి గవర్నర్ కనుసన్నాల్లో బిల్లును అడ్డుకుం టుందని విమర్శించారు. కేంద్రంలో బీసీ బిల్లును నైన్త్ షెడ్యూల్లో చేర్చే వరకు సిపిఐ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశానికి నలపరాజు రామలింగయ్య అధ్యక్షత వహించగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి. గురజ రామచంద్రం బొలుగురి నరసింహ తీర్పారి వెంకటేశ్వర్లు. మండల కార్యదర్శులు నలపరాజు సతీష్ కుమార్. సోదరబోని రమేష్ భీమనపల్లి రమేష్ బుర్ర శేఖర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి. బి.లాలు. టి రాములు. బూడిద సురేష్ బిక్షం రెడ్డి బరిగల వెంకటేష్ పల్లె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 3:**



రంగారెడ్డి జిల్లా మీర్జాగూడ బస్సు ప్రమాదంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ .. ఈ బస్సు ప్రమాదంలో 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం, మరి కొంతమంది తీవ్రంగా గాయపడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## జూబ్లీహిల్స్ లో మాగంటి సునీత గెలుపు ఖాయం

**మర్రిగూడ నీలగిరి వార్త నవంబర్ 03:**



జూబ్లీహిల్స్ఉపఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని శివన్నగూడ రైతుసేవాసహకార సంఘంచైర్మన్ బాలం నరసింహ ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు రాష్ట్ర ప్రజలంతా వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా గెలిచేది బిఆర్ఎస్ అభ్యర్థులే అన్నారు ఓటర్లంతా బిఆర్ఎస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని భారీ మెజార్టీతో మాగంటి సునీత గోపీనాథ్ గెలవడం ఖాయమని అన్నా రు రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వ సంక్షేమ పథకా లను ప్రారంభించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ హయం లోని బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు చేతకాని కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రజలు విసిగిపోయి ఉన్నారని ఇకనుంచి ఫార్మాట్ ఏదైనా ప్రతి ఎన్నికల్లో విజయం సాధించేది బిఆర్ స్ పార్టీనే అని ఆయన అన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావును పరామర్శించిన ఈ ఎల్ వి భాస్కర్ పౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ ఈ.భాస్కర్

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 3:**

ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్ పర్సన్ డాక్టర్ ఈ. భాస్కర్ సోమవారం హైదరాబాదులో మాజీ మంత్రి తన్నీరు హరీష్ నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. వారి వెంట ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తో పాటు సభ్యులు, అభిమానులు ఉన్నారు.



## అకాలవర్షాలతో వరి పంటలు నష్టపోయిన రైతాంగాని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

### రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షులు దేవరం వెంకట్ రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 3**



మునగాల:రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి అకాల వర్షాలతో వరి పంటలు కోల్పోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. తీరా పంటలు కోతకు వచ్చే సమయంలో వర్షం పాలు కావటం బాధాకరమన్నారు. వేల రూపాయలు పెట్టు బడులు పెట్టిన రైతాంగం అప్పుల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. తిరిగి ఆదివారం రాత్రి భారీ వర్షం కురవటంతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు.మాగాణి పోలాలు మొత్తం నీటి మునగంతో రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం వరి పంటకు ఎకరానికి 40వేలు పత్తి కి 70 వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## ఎండ వచ్చిన తర్వాతనే పత్తిని తెంపాలే..

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తేమ సాకుతో పత్తిని కొనడం లేదని కలెక్టర్ కాళ్లపై పడిన రైతు...

**గట్టుప్పల్,నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 3:**

పత్తి రైతులు ఎండ వచ్చిన తర్వాతనే పత్తిని తెంపాలని, అప్పుడే తేమ ఎక్కువగా లేకుండా ఉంటుందని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మునుగోడు,మర్రిగూడ మండలాల్లో పర్యటించి సీసీఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సి సి ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలనిసూచించారు. మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లిలోని లక్ష్మీ నరసింహ ఆగ్రో కాటన్ మిల్లులో రైతు వీరమళ్ళ కృష్ణయ్య తేమ శాతం ఎక్కువగా ఉందనే సాకుతో పత్తి కొనుగోలు చేయడం లేదని, న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్ కాళ్లపై పడి వేడుకున్నాడు. దీంతో కలెక్టర్ వెంటనే మిల్లు యాజమాన్యాన్ని పిలిచి రైతులను ఇబ్బంది పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలని చెప్పారు.రైతులు ఉదయం పూట కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలని, ముఖ్యంగా చలికాలం ఉదయం సమయంలో మంచు వల్ల తేమ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, అలా కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తీసినట్లైతే తేమ తక్కువగా ఉంటుందని తెలిపారు. మిల్లులలో సరైన స్థలం ఉన్నట్లయితే ఒకటి లేదా రెండు రోజులు పత్తిని మిల్లులో ఉంచుకునేందుకు అవకాశం కల్పించాలని ఆమె మిల్లు యాజమాన్యానికి సూచించారు. మంచు కురుస్తున్నందున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వీరి వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, సిసిఐ అధికారులు, తదితరులు ఉన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్

**మర్రిగూడ నీలగిరి వార్త నవంబర్ 03:**





మండల పరిధిలోని శివన్నగూడ ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో శివన్నగూడ కేబీపల్లి,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ జక్కుర్తి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటను కొనుగోలు తెచ్చే సమయానికి వరి ధాన్యంలో తేమ శాతం 17 మాత్రమే ఉండాలని అంతకుమించి తేమ ఉంటే ధాన్యాన్నిఆరబెట్టి ఉంచాలనిఅలాంటి పరిస్థితులు రాకుండా రైతులు వరి ధాన్యాన్ని వ్యవసాయ పొలాలలో ఉండే కల్లాల వద్ద ఆరబెట్టి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని దళారులను ఆశ్రమించి ఆర్థికంగా నష్టపోవద్దని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలం నరసింహ క్లస్టర్ మానిటరింగ్ ఆఫీసర్ శరత్ ఏవో ఇంచార్జ్ మల్లేష్ సీఈఓ బండి మధుకర్ ఏఈవోలు అరుణ సుజాత ఆర్ ఐ జహీరుద్దీన్ డీలర్ ఊరిపక్క మహేందర్ డైరెక్టర్లు వంగాల రవీందర్ రెడ్డి మాతంగి నరసింహ రాములు దామెర సత్తమ్మ ఉత్తరయ్య పొగాకు నర్సింహ తోటకూరి ఎల్లయ్యాసిబ్బంది రొమ్ముల కిరణ్ సిరగోని వెంకటేష్ రాజశేఖర్ రెడ్డి కిరణ్ కొమ్ము నర్సింహ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం

### బోరబండ డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్.మండలపార్టీ ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 3**

మునగాల: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్,ను భారీ మెజారిటీతో గెలిపించాలని, బోరబండ డివిజన్ ఇంచార్జ్ మునగాల మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, పిలుపునిచ్చారు, బోరబండ డివిజన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు, రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రారంభించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు,ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీనాయకులు లక్యనాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డికి 'మినీ హుస్సేన్ సాగర్' గిఫ్ట్

## ఎమ్మెల్యే మదన్మోహన్ మాస్టర్ ప్లాన్.

### ఎల్లారెడ్డి సమస్త రూపురేఖలు మార్చడంలో తొలి అడుగు శాసనసభ్యులు వందేళ్ల దురదృష్టి చూపుతో

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఎల్లారెడ్డి పట్టణానికి ఒక కొత్త ముఖచిత్రాన్ని ఇచ్చేందుకు, రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో పెద్ద చెరువు (ఎల్లారెడ్డి చెరువు) బండ్‌ను మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయడానికి మూడు కోట్లతో అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతే కాకుండా రెండు కిలోమీటర్ల సుదీర్ఘమైన వాకింగ్ ట్రాక్ను ప్రారంభించారు. పాదాచారులకు ఉదయం సాయంత్రం చీకటి వేళలో ఇబ్బంది పడకుండా రెండు కిలో మీటర్ల పొడవునా లైటింగ్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

**ఒక బృహత్తర ప్రణాళికను (మాస్టర్ ప్లాన్) సిద్ధం చేశారు.**

**1 ట్యాంక్ బండ్ అభివృద్ధి లక్ష్యం**

పట్టణ సుందరీకరణ: చెరువు బండ్‌ను ఆధునీకరించి, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌ను పోలిన విధంగా ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా మార్చడం. లి ప్రజారోగ్యం – ఆహ్లాదం: పట్టణ ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళల్లో నడవడానికి (వాకింగ్), సేదతీరడానికి శాశ్వతమైన, ఆహ్లాదకరమైన కేంద్రాన్ని సృష్టించడం. స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేయూత: పర్యాటక కేంద్రంగా మారడం ద్వారా స్థానికంగా చిరు వ్యాపారాలు పెరగడం, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడటం.

**2. మాస్టర్ ప్లాన్‌లో ముఖ్య అంశాలు (నిర్మాణ భాగాలు)**

రూ. 3 కోట్ల నిధులతో ఈ మినీ ట్యాంక్ బండ్‌లో క్రింది సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే మదన్మోహన్ గారు ప్రణాళిక వేశారు: వాకింగ్ మరియు జాగింగ్ ట్రాక్: చెరువు బండ్ పొడవునా పటిష్టమైన, విశాలమైన వాకింగ్ ట్రాక్ నిర్మాణం.– లైటింగ్ సిస్టమ్: రాత్రి వేళల్లో ట్యాంక్ బండ్‌కు ప్రత్యేక శోభ తీసుకురావడానికి, బండ్ అంతటా ఆధునిక లైటింగ్ (అలంకరణ విద్యుద్దీకరణ) ఏర్పాటు. ల్యాండ్‌స్కేపింగ్ (పచ్చదనం): చెరువు చుట్టూ, వాకింగ్ ట్రాక్‌ల పక్కన పచ్చదనాన్ని పెంచి, చెట్లను, పూల మొక్కలను నాటడం. – విశ్రాంతి స్థలాలు: ప్రజలు కూర్చోవడానికి, ప్రకృతిని ఆస్వాదించడానికి అనువుగా బెంచీలు, గెజిబోలు ఏర్పాటు చేయడం.



**3. ఎమ్మెల్యే మదన్మోహన్ దూరదృష్టి**

ఐటీ రంగంలో అనుభవం, విద్యావంతుడిగా మదన్మోహన్ గారు కేవలం తాత్కాలిక పనులకే కాకుండా, పట్టణ మౌలిక సదుపాయాలను దీర్ఘకాలికంగా మెరుగుపరిచే ప్రాజెక్టులపై దృష్టి పెడుతున్నారు. రూపకల్పన ): ఎల్లారెడ్డి పట్టణానికి ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలనే ఆలోచనతో ఈ 'మినీ హుస్సేన్ సాగర్' గిఫ్ట్‌ను ప్రజలకు అందిస్తున్నారు. – నిధుల సేకరణ పట్టుదల: నియోజకవర్గానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుండే కాకుండా, అవసరాన్ని బట్టి ఇతర మార్గాల ద్వారా కూడా సమకూర్చడానికి ఆయన కృషి చేస్తున్నట్లు కనిపిస్తుంది.ఈ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం పూర్తయితే, ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు ఒక కొత్త విశ్రాంతి మరియు వినోద కేంద్రం అందుబాటులోకి వస్తుంది.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఎస్ఎఫ్ఎస్ నందు క్రీడా పోటీలు

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల స్థాయి పాఠశాల క్రీడలు ఎస్ఎఫ్ఎస్ స్కూల్ నందు ఘనంగా ప్రారంభించడం జరిగింది ముఖ్య అతిథులుగా ఎంఈఓ చలపతిరావు,ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎర్రయ్య, ప్రారంభించడం జరిగింది .. క్రీడలు మానసికంగా ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని ఎమ్మార్వో చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన %వాఖీా% స్కూల్ ఎంఈఓ అభినందించడం జరిగింది ... ఈ క్రీడలలో 18 పాఠశాలలు పాల్గొనడం జరిగింది.. బాలికలకు కబడ్డీ వాలీబాల్ కో కో నిర్వహించడం జరిగింది. బాలురుకి సేమ్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది... ఈ రెండు రోజులు జరిగే అటువంటి క్రీడలకు పీఎంఆర్ ట్రస్ట్ వారు పిల్లలకు భోజన సదుపాయం కల్పించారు, ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ ప్రిన్సిపల్ ఎవర్ గ్రీన్ ప్రిన్సిపల్ వారు హాజరవడం జరిగింది..%జూం/ జూవ్% ఉజ్వల, అన్నపూర్ణ , రమాదేవి , రామకృష్ణ, గోపి,, ప్రశాంత్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు..



# మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన తెలుగుదేశం నాయకులు

నష్టపోయిన ప్రతి యకరాకు 30 వేలరూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన నియోజకవర్గ భాద్యులు కొండబాల కరుణాకర్...

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం పాలేరు నదీ ప్రవాహక ప్రాంతాల్లో ని పొలాలను ఇసుక మేటలతో నిండిన పొలాలను తెలుగు దేశ పార్టీ నియోజకవర్గ భాద్యులు కొండబాల కరుణాకర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లా నాయకులు గడిపూడి వెంకటేశ్వరరావు, మండల నాయకులతో కలసి దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు.. గత నాలుగురోజుల క్రితం భీభత్సం సృష్టించిన మొంథా తుఫానుకి దెబ్బతిన్న , పత్తి , వరి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు తుఫాను కారణం తీవ్రంగా నష్టపోయారని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాలో తీవ్ర నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.నష్ట పోయిన ప్రతి యకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆరు గాలం కష్టపడి చేతికొచ్చిన పంటలు నీటి పాలు కావటంతో రైతులు తెలుగుదేశం నాయకులకు వారి సమస్యలు చెప్పుకొని కంటతడి పెట్టారు ,నాయకులు వారిని సముదాయించి ప్రభుత్వం దృష్టికి, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ దృష్టి కి తీసుక వెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్. కమిటీ చైర్మన్ సూరపనేని రామక్రిష్ణ , నాయకులు అరెకట్ల కొండలరావు , నల్లమాస మల్లయ్య , నల్లమోతు సత్యనారాయణ , అక్కినేని నాగేశ్వరరావు , వీసం శ్రీనివాస్ , కోలేటి మస్తాన్ రావు , రామచంద్రాపురం మాజీ సర్పంచ్ దుద్దిళ్ల గోపాలరావు గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని బడేమియా , మల్లెంపాటి లహరిన్ , ఎర్రారవి , వీరబాబు , తదితరులు పాల్గొన్నారు..



# ఉర్సు దర్గా ప్రాంతంలో పూలే విగ్రహ స్థలం కబ్జా ప్రయత్నం?

పూలే విగ్రహ స్థలంలో వెలసిన డబ్బా ఎవరిది..! కబ్జాదారుడికి వెనకున్న "హస్తం" ఎవరిది..?చట్టం ఉన్నట్టా లేనట్టా స్థల కబ్జాదారులకు ఇంత తెగింపు ఏలా ఎవరిని చూసుకొని.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**





ఉర్సు దర్గా ప్రాంతంలో జ్యోతిబా పూలే దంపతుల కాంస్య విగ్రహాల నిర్మాణం జరగాల్సిన స్థలం వివాదాస్పదంగా మారింది. ఈ విగ్రహ నిర్మాణం కోసం సిమెంట్ బ్రిక్స్, అవసరమైన సామాగ్రి ఇప్పటికే సిద్ధంగా ఉండగా, రాత్రికి రాత్రే ఆ స్థలంలో "ఓ వర్గానికి" చెందిన వ్యక్తి డబ్బా కొట్టు ఏర్పాటు చేయడం సంచలనంగా మారింది.గతంలో ఇక్కడ ఉన్న విగ్రహం కూలగొట్టిన దుండ గుడు. అదే స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పా టు చేయడానికి మాజీ ఎమ్మెల్యే ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే విగ్రహ నిర్మాణ ప్రణాళికకు ఈ చర్య పెద్ద ఆటంకం కలిగించే అవకాశముంది.ఈ ఘటనపై స్థానిక బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "సామాజికవాద పితామహుడు జ్యోతిబా పూలే జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న స్థలాన్ని కబ్జా చేయడం సిగ్గుచేటు చర్య"గా పేర్కొన్నాయి.విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశాయి.ఇక మున్సిపల్ అధికారులు, స్థానిక మిల్స్ కాలనీ పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.స్థలం కబ్జా ప్రయత్నం మధ్య పూలే విగ్రహ నిర్మాణం కొనసాగుతుందా లేదా అనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# రావెళ్ళ భవనం నుండి ప్రదర్శనగా వస్తున్న పార్టీ శ్రేణులు

పొట్టి శ్రీరాములు సెంటర్లో నిరసన వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు

సభలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు

సామినేనిని హత్య చేసిన దోషులను తక్షణమే అరెస్ట్ చేయాలి

హత్యపై సమగ్ర విచారణ జరిపించాలి

కాంగ్రెస్ హత్య రాజకీయాలను ఖండించండి

హత్యలు చేస్తే అంతమయ్యేది కాదు

ఎర్రజెండా అగ్ని కణమై దహించి వేస్తుంది

సిపిఐఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయ కులు సామినేని రామారావుని అత్యంత కిరాతకంగా హత్య చేసిన దోషులను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామారావు హత్యకు కారుకులైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ కు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలలో సిపిఐ(ఎం) ఎదుగుదలను ఓర్వలేకనే కాంగ్రెస్ గూండాలు ఆ పార్టీ పెద్దల కనుసన్నలో పథకం ప్రకారం రామారావును అత్యంత దారుణంగా కత్తులతో పొడిచి చంపారన్నారు. రామా రావు లాంటి నాయకులను హత్య చేయడం ద్వారా సిపిఎం ఎదుగుదలను నిరోధిం చాలని కుట్రలు పన్నిన దుర్మార్గులంతా కాలగర్భంలో కలిసిపోయిన విషయాలను కాంగ్రెస్ గుండాలు గుర్తుపెట్టు కోవా లన్నారు. ప్రభుత్వ పెద్దలు తమకు అండదండగా ఉన్నారనే అహంకారంతో తాము ఎంతకు తెగించిన ఎదురులేదనే కాంగ్రెస్ గూండాలు రాజకీయ హత్యలకు పాల్పడుతూ పెట్రేగిపోతున్నారని విమర్శిం చారు. హత్యలు చేస్తే అంతమయ్యేది కాదు ఎర్రజెండా అని అది పేదల పాలిట ఉద్యమ కెరటమన్నారు. ఎర్రజెండాను అంతం చేయాలని చూస్తే ఉవ్వెత్తున ఎగసి పడే అగ్ని కణమై కాంగ్రెస్ గుండాలను దహించి వేస్తుందని హెచ్చరించారు. హత్య జరిగి వారం రోజులు కావస్తున్న హంత కులు ఎవరో తెలిసి కూడా కాంగ్రెస్ పెద్దల ఒత్తిడికి తలోగ్గి అరెస్టు చేయకపోవడం పోలీసుల చేతగానితనానికి అద్దం పడు తుందన్నారు. రాజకీయ కక్షతో మధిర నియోజకవర్గంలో ఏడాది కాలంలో కాంగ్రె స్ గుండాలు రెండు రాజకీయ హత్యలకు పాల్పడిన ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇప్పటికైనా పోలీసులు సామినేని రామారావు హత్యపై నిష్పక్ష పాతంగా సమగ్ర విచారణ జరిపి హత్యకు కారకులైన సూత్రధారులు, పాత్రధారులు వారి వెనుక ఉన్న పెద్దలు ఎవరో బయటపెట్టాలని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుం టామని హెచ్చరించారు. కాంగ్రెస్ హత్యా రాజకీయాలను అభ్యుదయ, ప్రజా స్వామి కవాదులు, మేధావులు, ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వర రావు, భూక్యకృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, రాసాల కనకయ్య, మందడపు మురళీకృష్ణ, రాసాల నవీన్, శీలం అప్పారావు, బొడ్డు మధు, పెద్దిరాజు నరసయ్య, బలుసు ప్రమీల, పొన్నం శివరాజు, ఎలమద్ది లెనిన్, గురజాల వెంకటేశ్వర్లు, నున్న మధుసూదన్ రావు, కొండలరావు, వాసంశెట్టి నరసయ్య, చావారామయ్య, కొత్తూరు చారి, కోడూరి వెంకటాచారి, మంకెనపల్లి నరసింహారావు, మహిముద్, బొడ్డు బాబు, సుగుణ, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 3:**

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కొణిజెర్ల మండలానికి చెందిన నారీ మహిళా సేవా సంఘం సభ్యులు తమకు స్వయం ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధికి అధికారికి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన వాకర్స్ సాగర్ కాల్వ పక్కన ఉన్న రహదారి వద్ద ప్రజలు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారని, దీనిని నివారించి అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ ఎంపీడీవో కు రాస్తూ ఓడిఎఫ్ స్టేటస్ చెక్ చేసి అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ సాబ్ 1979 లో ప్రభుత్వం అసైన్మెంట్ భూమి సర్వే నెంబర్ 262 నందు రెండు ఎకరాల ఇరవై గుంటల భూమి ఇచ్చారని, నేటి వరకు ఆ భూమి చూపించ లేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ పరిశీలించి నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సింగరేణి మండలానికి చెందిన కె. సురేష్ తమ ఇంటి స్థలాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ.ఎల్.ఎస్.ఏ. కార్యదర్శికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రం బిసి కాలానికి చెందిన జి. కళావతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 1998 నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనకు మే నెలలో 9500 జీతం వచ్చిందని, జూన్ నెల నుంచి తనతో వెట్టి చాకిరి చేయించుకుని 3000 ఇస్తామని పంచాయతీ కార్యదర్శి బెదిరిస్తున్నారని, తనకు పూర్తి జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ పెనుబల్లికి రాస్తూ విచారణ చేసి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

8 మంది ఉద్యోగుల పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 3:**

ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన సిబ్బందికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ నెలలో పదవీ విరమణ పొందిన 8 మంది సిబ్బంది కోసం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు పాల్గొన్నారు. వైద్యారోగ్య శాఖ పరిధిలో సి.హెచ్.ఓ. గా పని చేస్తున్న బి. అన్నమ్మ, వైరా ఎంపిహెచ్ఈఓ గా పనిచేస్తున్న జే. జాన్సన్, కుక్ గా పని చేసిన వి. ఉమా దేవి, ప్లానింగ్ శాఖలోని ఎస్ఓ గోపాల్, జెడ్పీపి ఖమ్మంలో కార్యాలయ సబార్డినేట్ బుచ్చయ్య, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ అభిమన్యుడు పదవి విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగం లో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన సిబ్బందిని సన్మానించడం మన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఎస్ఓ గోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఓ గా పదవి విరమణ పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వైరా ఎంపిహెచ్ఈఓ గా పదవీ విరమణ పొందుతున్న జే. జాన్సన్ మాట్లాడుతూ అధిక సమయం గిరిజన ప్రాంతాలలో, 13 సంవత్సరాల పాటు ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహించామని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ లు పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# జాగృతి పోలీస్ కళాబృందంచే బిసి వెల్ఫేర్ మహిళ జూనియర్,గురుకుల కళాశాలలో

విద్యార్థినీలకు అవగాహన సదస్సు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



సోమవారం జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ , ఆదేశాల మేరకు మధ్యాహ్నం 12:00 గంటల నుండి 1:40 గంటల వరకు, మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగశాయిపేట వరంగల్ బిసి వెల్ఫేర్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ లో మిల్స్ కాలని సీ ఐ బొల్లం రమేశ్ , మాట్లాడుతు యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, ఆడ పిల్లలు సోషల్ మీడియా కి దూరంగ వుండాలని, మొదటిగా చదువుపై దృష్టి పెట్టాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని రోడ్డు ప్రమాదాలు డయల్100,షీ టీమ్స్, బాల్య వివాహాలు,ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, భరోసా, గురించి వివరిస్తు, మీ తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని చెప్పినారు, పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి.ఈ కార్యక్రమానికి నరేశ్ ,కాలేజ్ ప్రిన్సిపాల్ మేడమ్ ,అధ్యాపక బృందం,కానిస్టేబుల్స్ ఆఫీసర్స్,కళా బృందం ఇంచార్జి ఉమెన్ నాగమణి , సభ్యులు, హెడ్ కానిస్టేబుల్స్ ,విలియమ్,వెంకటేశ్వర్లు, రత్నయ్య, పిసి. ఫూల్ సింగ్, హోమ్ గార్డ్స్, కాలేజ్ స్టూడెంట్స్ గర్ల్స్ ఇతరులు, మొత్తం 100 మంది పాల్గొన్నారు.

# మత్తడి ప్రాంతం లో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**కమిషనర్ తో కలిసి శివ నగర్, చిన్న వడ్డేపల్లి, రామన్న పేట ప్రాంతాల్లో పరిశీలన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చిన్న వడ్డేపల్లి ప్రాంతం లోగల మత్తడి ప్రాంతం లో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం వరంగల్ పరిధి లోని శివ నగర్ పల్లవి హాస్పిటల్ ప్రాంతం, చిన్న వడ్డేపల్లి చెరువు, రామన్న పేట గాంధీ బొమ్మ ప్రాంతం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు.ఈ సందర్భం గా మేయర్ వరంగల్ శివనగర్ ప్రాంతంలో పర్యటించి ఇక్కడ నిర్మించిన డక్ట్ ను పరిశీలించి మాట్లాడుతూ భారీ వర్షం వల్ల వరద నీరు గమనాన్ని మార్చుకొని డైవర్ట్ అయి కాలనీలోకి చేరడం జరిగిందని, అసంపూర్తి గా ఉన్న డక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేసి నీటిని డక్ట్ లోకి పంపించాలని అధికారులకు సూచించారు. చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో పర్యటించి మాట్లాడుతూ చెరువు యొక్క నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందని ఈ పరిస్థితిని నివారించేందుకు ఏలాంటి చర్యలు తీసుకోవాలో ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా ఇరిగేషన్ అధికారులు వాస్తవ సమాచారాన్ని తెలియజేస్తూ చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో వరద నీటి ప్రవాహం ఎక్కువ కావడం తో మత్తడి వైపు కాకుండా వేరే ప్రాంతంలో అధికారులు ఎల్ బి నగర్ ప్రాంతం ఒక ప్రత్యేక మార్గాన్ని తూము ఏర్పాటు చేశారని దీనివల్ల భారీ వర్షం నమోదు అయ్యే క్రమం లో సమీపం లో ఉన్న కాలనీ లతో పాటు మర్రి వెంకటయ్య కాలనీ ప్రాంతాలు ముంపుకు గురి అవుతున్నాయని ఇట్టి చర్యను అరికట్టడానికి మేయర్ కమిషనర్లు అధికారులతో చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ పరిస్థితి నివారణ కోసం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి అధికారులతో సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని చిన్న వడ్డేపల్లి చెరువు మత్తడి వద్ద సి కె ఎం సమీపం లో బ్రిడ్జి పునర్ నిర్మించడం తో పాటు వెడల్పు విస్తరణ చేయాల్సిన అవసరం ఉంటుందని ఇందుకోసం



ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ అధికారులకు సూచించారు.ఈ ప్రాంతం లో కొన్ని డ్రైన్ లు పొంగి రోడ్లమీద మురికి నీరు ప్రవహిస్తుందని ఏ ప్రాంతాలలో ఈ పరిస్థితి లు ఉన్నాయో గుర్తించి సమగ్ర సమాచారాన్ని అందజేయాలని, ముంపు ప్రాంతాల్లో శానిటేషన్ పనులను నిర్వహించాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు.ఈ సందర్భంగా వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం అందించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను న్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని మేయర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు ఇరిగేషన్ ఈ ఈ కిరణ్ ఏ సి పి ప్రశాంత్ ఇరిగేషన్ డి ఈ హర్షవర్ధన్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నగరంలోని ముంపు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లోసర్వే నిర్వహించిన

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ మండలంలోని రామన్నపేట, ఖిలా వరంగల్ పరిధిలోని మల్లు స్వరాజ్యం కాలనీలు నీటమునిగిన నేపథ్యంలో, కాలనీలలో చేస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు.కలెక్టర్ వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం ద్వారా అందించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు.నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు.దెబ్బతిన్న రహదారులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రెవెన్యూ అధికారులు, ఎన్యుమరేటర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# వరద బాధితులను ఆదుకుంటాం

**జిల్లా కలెక్టర్**

**హనుమకొండ జిల్లా కలెక్టర్**

**స్నేహ శబరిష్ ఐఏఎస్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్స,జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్, భగీరథ మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,ఐటిఐ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్ బెడ్ షీట్స్ పంపిణీ చేయుట కొరకు ఏర్పాటుచేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి కావలసిన నిత్యవసర సరుకులు మరియు బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, తదితర సంఘాల నేతలను అభినందించారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ కలెక్టర్ టీఎన్జీవో టీజీవో నేతలను పిలిచి మన వంతుగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు సహాయం అందించాలని కోరడం తో వెంటనే ఉద్యోగులు మనస్ఫూర్తిగా ముందుకు వచ్చారని పేర్కొన్నారు. సందర్భంగా కలెక్టర్ గారు ఇంత చక్కటి కార్యక్రమంలో ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం హర్షనీయమని వారికి ఉద్యోగ సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, సహకార శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్రావు, డి ఆర్ డి ఓ పిడి మేన శ్రీనివాస్, ట్రేస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావూసింగ్ ఆసనాల శ్రీనివాస్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి , ఎంపిడిఓ ల సంఘం కూతురు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ ల సంఘం రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిటైన్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోండి

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**కమిషనర్ చాహాత్ బాజ్ పాయి తో కలిసి హన్మకొండ**

**పరిధి కాకతీయ కాలనీ లలో పర్యటన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆక్రమణలకు గురైన నాలా ప్రాంతాల్లో శాశ్వత ప్రతిపాదికన రిటైన్ వాల్ నిర్మాణాలు చేయడానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం హన్మకొండ పరిధి లో వరద ముంపు కు గురైన ప్రాంతాలలో కమిషనర్ చాహాత్ బాజ్ పాయితో కలసి మేయర్ క్షేత్రస్థాయిలో కాకతీయ కాలనీ ఫేస్ 1, 2 ప్రాంతాల్లో పర్యటించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు .ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కాలనీ పరిసరాల్లో ఎన్ని గృహాలు వరద ముంపుకు గురైన, వాస్తవ సమాచారాన్ని పక్కా గా నమోదు చేయాలని మేయర్ ఎన్యూమరేటర్ లకు సూచించారు. ఈ ప్రాంతంలో గల ప్రధాన నాలా జిల్లాస్థాయి కమిటీ ప్రతిపాదించిన విధంగా విస్తరణ చేయాలని, భౌతికం గా పరిశీలించి నాలా ఆక్రమణ లు ఉంటే గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నగర పర్యటనలో ఆదేశించిన విధంగా అట్టి అక్రమాలను తొలగించి శాశ్వత ప్రతిపాదికన నాలా వెంట రిటైన్ వాల్ నిర్మించేలా చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద ఆనంద్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ సంతోష్ బాబు ఏ ఈ హరికుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి




**జిల్లా న్యాయసేవాధికార**

**సంస్థ చైర్ పర్సన్**

**వి.బి.నిర్మలా గీతాంబ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- నవంబర్ 15వ తేదీన శనివారం రోజున ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ వి బి నిర్మల గీతాంబా తెలియజేశారు.వరంగల్ న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగిందనీ. మొదటగా ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత న్యాయమూర్తులు, పోలీసు ఉన్నతాధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గ మాట్లాడుతూ నవంబర్, 15 శనివారం రోజున నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని



తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు.కోర్టు లలో లేని కేసులను ప్రీ-లిటిగేషన్ ద్వారా న్యాయ సేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశార కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం సాయి కుమార్, ఇతర న్యాయమూర్తులు, పోలీస్ ఉన్నతాధికారులు గిరి కుమార్ కలకోట, నరసయ్య, రవీందర్ రెడ్డి, యన్.వెంకటేష్ ఇతర పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు పాల్గొన్నారు.

# ఆరాధన మందిరాలలో దైవాన్ని కొలవాలి

**చిన జీయర్ స్వామి పిలుపు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం రోజున స్థానిక నర్సంపేట మండలం రూరల్ మహేశ్వర ము గ్రామ పరిధి శివాలయం మహేశ్వరం, దూప దీప నైవేద్య ఆలయాల సందర్శన నిమిత్తం, పరమహంస పరివ్రాజకాచార్యులు సత్య సంకల్పులు జాతీయ పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగళషాషనాలతో వారి సంఖల్పం కు గ్రామాలలోని ఆలయ మందిరాల దర్శనం అక్కడి స్థితిగతులు, మన దేవాలయం మనగ్రామం మన దర్శనం మందిరంలో ఉన్న దైవాన్ని భక్తితో నిత్యము రోజు దీపారాధన, భజనలు కోలాతాలు సమాజములో వివిధ వర్గాల మధ్య సమానత్వం పెంచే దిశగా అర్చకుడి భక్తిడి మధ్య ఆధ్యాత్మిక కేంద్రం గా మన క్రమశిక్షణ ను పెంచే మందిరం ఆలయం కావున ఆచార్య సేవ భగవత్ సేవగా ఆలయాల అభివృద్ధి కి ప్రజలు ఆలయ దర్శనం చేసుకోవాలని జీయర్ స్వామి వారి ఆశయం, ఇట్టి బృహతరా ప్రణాళిక కై ఈ ఈ రోజున మహేశ్వరము గ్రామం శివాలయం, మర్రినర్షయ్య పెల్లే శ్రీ హనుమాన్ ఆలయం, లింగాపురం లోని హనుమాన్ ఆలయంలో చివరగా శ్రీ రామాలయంలో దూప దీప నైవధ్య పర్యవేక్షణ వికాస తరంగిణి శాఖ నర్సంపేట వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యుల మధ్యాహ్నం 3. 30 గంటలనుండి సందర్శి%శీ%చారు, కావున కార్తీక మాసం పర్వదిన వేడుకల్లో ఆలయం స్తితీ గతులు పర్యవేక్షణ వారం పాటు ఉమ్మడి నర్సంపేట డివిజన్ పలు ప్రాంతాలు సందర్శి%శీ%చి, రిపోర్ట్ తయారు చేసి భవిష్యత్ కార్యచరణ ఆలయ మందిర అభివృద్ధి కై ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ వేడుకల్లో గ్రామస్థులు, పెద్దలు మహిళలు ఆలయ ధర్మకర్తలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయగలరని వికాస తరంగిని నర్సంపేట శాఖ పర్యవేక్షకులు మధ్య ఆలయ మందిరం స్థితి గతులు సెంట్రల్ హైదరాబాద్ కమిటీ వారికి పంపడం జరుగుతుందని అధ్యక్ష కార్యదర్శి ఎంవీ. కృష్ణ రావు, రంగనాధస్వామి, కోశాధికారి. రేణుక ఒక ప్రకటనలో తరలిపారు.



# విద్యార్థుల ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**గురుకుల పాఠశాల**

**తల్లిదండ్రుల సమావేశంలో**

**అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల వంగర లో జరిగిన తల్లితండ్రుల సమావేశం లో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొని తల్లితండ్రులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాల ల అభివృద్ధి కి, విద్యార్థుల ప్రగతి కి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ను నియమించిందని చెప్పారు. విద్యార్థుల శరీరక పెరుగుదలకు మంచి ఆహారాన్ని అందిస్తుందని చెప్పారు. ఇంతమంచి పాఠశాల లో చదువుకోవడం మన అదృష్టం గా భావిస్తూ మంచి లక్ష్యంను ఏర్పరచుకొని ప్రణాళికయుతంగా చదవాలని చెప్పారు. మంచి చెడు ల విచక్షణ కలిగి తల్లితండ్రుల, ఉపాధ్యాయుల మార్గదర్శనం లో ఆనందకరమైన జీవితాన్ని ఏర్పరచుకొనుటకు ఈ బడి పునాది వేస్తుందని చెప్పారు. మొబైల్ లోని సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని, సకారాత్మక ఆలోచన దృక్పధం ఉండాలని సూచించారు. క్రీడలు, సంగీతం, నృత్యం వంటి సహపాఠ్య అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని వాటిలో నైపుణ్యం సాధించాలని సూచించారు.శాస్త్రీయ దృక్పధం కలిగి మూఢ విశ్వాసం వదిలి ఆత్మ విశ్వాసం తో జీవించాలని చెప్పారు



గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల యెడ స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం చూపాలని అన్నారు. మాతృప్రేమ ను చూపిస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడాలని సూచించారు. వారి శారీరక, మానసిక రుగ్మతలు ఏమైనా కనిపిస్తే వెంటనే అందుబాటులో గల ప్రభుత్వ వైద్యులకు సమాచారం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమం లో డి ఎం అండ్ హెచ్ ఓ %ణతీ% .అల్లెం అప్పయ్య , సీఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి గారు, ఎంఈఓ సునీత రాణి, ఎస్సై దివ్య , ప్రేరణ దాయక ఉపన్యాసకులు ఆచార్య రవికుమార్ , సైకియాట్రిస్ట్ ప్రహసిత్ , స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం భాస్కర్ రెడ్డి మరియూ తల్లితండ్రులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం

### కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది 22 అక్టోబరు (బుధవారం) నుండి తేది 20 నవంబర్ (గురువారం) వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం 13వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు ఏఈఓ శ్రావణ్ కుమార్ భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరి ంచారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్ర మం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిం చబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేయడం జరిగినది వారి వెంట పురాణం వంశ మోహన శర్మ మంద స్వామి సూగూరి సురేష్ గౌతం కూరగాయల శ్రీనివాస్ పరమేష్ శంకర్ లక్ష్మణ్ ఆలయ అర్చకుడు గోపన్న గారి రాము ఆలయ ఉద్యోగులు ఉన్నారు

# ఫీజు రీయంబర్స్ మెంట్ పై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

### - టీజేఎస్,బీసీ విద్యార్థి సంఘం.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కుంబాలక్ష్మణ్ యాదవ్, నీల నాగరాజు లు మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల కళాశాలల యాజ మాన్యాలు నిరవధిక బంద్ ని పాటించడం శోచనీయం. ప్రభుత్వం కళాశాలల యాజ మాన్యాలతో ఫలవంతమైన చర్చలు జరిపి సమస్యను పరిష్కరించి బంద్ ని నిలిపివేసి తరగతులు ప్రారంబించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ బంద్ వల్ల బడుగు, బలహీన వర్గాల విద్యార్థులే ఎక్కువ నష్టపోయే ప్రమాదం ఉందని, బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ విద్యార్థులే ఎక్కువగా నష్టపోతూ,తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం లో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం అయ్యే సమయంలో బంద్ ని పాటించడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. దాదాపు 8వేల కోట్ల బకాయిలు పెండింగులో ఉండడం, గతంలో ప్రభుత్వం తో జరిగిన చర్చల్లో యాజమాన్యాలకి ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్ ఫీజులు చెల్లించకపోవడం వల్ల కాలేజీలు బంద్ పాటించడం,ప్రభుత్వం స్పందించకపోవడం తో అంతిమంగా



నష్టపోయేది విద్యార్థులేనని అన్నారు. ప్రభుత్వం,కళాశాలల యాజమాన్యాలు సామరస్యంగా చర్చలు జరిపి సమస్యని జటిలం కాకుండా తరగతులని సక్రమంగా జరిగి విద్యార్థుల భవిష్యత్తు అంధకారం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్య క్రమంలో పవన్, రవికాంత్, రాజేందర్, సచిన్, శ్రీధర్,రక్షిత్, మోహన్, వినోద్, రాజు, బాను,వెంకట్,సాయి,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం పురస్కరించుకొని రాజన్న భీమన్న ఆలయాల్లో భక్తుల సందడి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వద్ద కార్తీక మాసం సందడి కొనసాగుతోంది. రెండవ కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా పెరిగింది. ముఖ్యంగా అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాస ప్రతి సోమవారం మాదిరిగానే ఈ రోజు కూడా స్వామివారికి మరియు అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు ఘనంగా నిర్వహించారు. భక్తులు తమ భక్తి శ్రద్ధలతో స్వామివారి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు, అభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు, లింగార్చనలు వంటి వివిధ సేవల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేశారు. మధ్యాహ్నం 1.40 గంటల వరకు దేవస్థానం ఆర్థిక సేవలు గణనీయంగా నమోదయ్యాయి. ఈ రోజు కోడెమొక్కులు 3050, నిత్య కళ్యాణాలు 83, సత్యనా రాయణ స్వామి వ్రతాలు 16, అభిషేకాలు 23, మహాలింగార్చనలు 2, కుంకుమ పూజలు 10గా నమోదు అయ్యాయి. ఈ



వివరాలను వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవ స్థానం అధికారులు వెల్లడించారు

# ఎల్లారెడ్డిలో పలు కార్యక్రమాలకు హాజరైన

### బిజెపి రాష్ట్ర నాయకులు డా. పైడిఎల్లారెడ్డి.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



ఎల్లారెడ్డి కేంద్రం లో మర్రి బాలకిషన్ బిజెపి రాష్ట్ర నాయకులు నూతన గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి వారితో పాటు కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ , బాపు రెడ్డి మరియు మండల అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4.50కోట్లు అవినీతి కుంభకోణం

### ??ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఏ ఐ ఎఫ్ బిఅద్వర్యంలో ఫిర్యాదు..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్తబీ**

ఏ ఐ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్ మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్లపై వచ్చిన ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రూ. 4.50 కోట్ల రూపాయల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేసి ఆ డబ్బులను రికవరీ చేయించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అవినీతిపై హైదరాబాద్ లోని ?తెలంగాణా ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పిర్యాదు చేస్తాం తెలిపారు. కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్లో 2021 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి అక్రమాలపై అప్పటి డి ఎం హెచ్ ఓ లలిత దేవి ఎంక్వయిరీ రిపోర్టు ప్రకారం అప్పటి సూపరింటెండెంట్ కృష్ణప్రసాద్, ఇతర డాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 4.50కోట్లు కు ఎలాంటి బిల్లులు, రసీదులు , ఓచర్సు లేవని అన్నారు. జనరల్ హాస్పిటల్ ఐసీఐసీఐ, ఐవోబీ మరియు యూనియన్ బ్యాంకు యొక్క 2021 నుంచి 2024 వరకు సమగ్రంగా ఆడిట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2021 నుంచి 2024 వరకు ఎంక్వైరీ ఆఫీసర్ ఇచ్చిన రిపోర్టులో హాస్పిటల్ యొక్క హెచ్ డి ఎస్ నిధులు, కాయకల్ప నిధులు, టీవీవీపీ, టీఎస్ఎంఎస్ఐడీసీ, హాస్పిటల్ నిర్వహణకు ఉపయోగించే వాహనాలకు డీజిల్, పెట్రోల్ ఖర్చులు దాదాపు 4.50 కోట్ల రూపాయలు, వీటికి ఎక్కడ కూడా ఓచర్స్, బిల్లులు, రశీదులు, ఎలాంటివి సబ్మిట్ చేయలేదని ఎంక్వైరీ ఆఫీసర్ రిపోర్టులో పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కు అనేక రూపాలలో వచ్చే నిధులలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు . కానీ ఎంక్వైరీ రిపోర్టు ప్రకారం జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్పైన గాని, ఇతర డాక్టర్లపైన గాని ఎలాంటి చర్యలు



తీసుకోకుండా కేవలం బదిలీ మాత్రం చేయడం దుర్మార్గమని అన్నారు. ఇన్ని కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు జరిగినా వాటిని రికవరీ చేయకుండా డాక్టర్లను బదిలీ చేయడం, ఇప్పటికీ కూడా టీవీవీపీకి సూపరింటెండెంట్గా అవినీతి పరుడైన కృష్ణ ప్రసాద్ కొనసాగడం చాలా బాధకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి కంప్యూటర్ ఆపరేటర్ను సస్పెండ్ చేయడం, ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందనీ తెలిపారు. కలెక్టర్ జోక్యం చేసుకుని సూపరింటెండెంట్ కృష్ణ ప్రసాద్ను, డాక్టర్లు అజయ్ కుమార్, మహ్మద్ అలీం, రత్నమాల, శ్రీనివాస్, జ్యోతి, నవీనలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై హైకోర్టులో ఉన్న కేసును ప్రభుత్వం గడువు కోరడంతో

## 24 కు వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు

### స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల అమలుకు కోర్టుల అడ్డంకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కాలయాపన సరైంది కాదు!రాజ్యాంగ సవరణ చేసి 9 వ షెడ్యూల్లో చేర్చితేనే బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ లభిస్తుంది!పాలాస నరేందర్ జిల్లా అధ్యక్షులుబీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్- ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణలో నున్న కేసు విచారణ ఈ నెల 24 వ తేదికి హైకోర్టు వాయిదా వేసినట్లు కేంద్ర ప్రభుత్వం మౌనంతో,రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం సరైంది కాదని, కేంద్రంపై రాజకీయ పోరాటం చేయాలని, రాష్ట్ర జాతీయ పార్టీల ఎంపీలతో, అఖిలపక్షంతో, బీసీ జేఏసీ సంఘాలతో,సామాజిక వేత్తలతో, మేధావులతో, కవులు,కళాకారులు, రచయితలతో తీవ్ర ఒత్తిడి పెంచాలని, అవసరమైతే ఢిల్లీని దిగ్బందించి రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా రిజర్వేషన్లను సాధించాలని, షెడ్యూల్ 9 లో చేర్చే విధంగా పోరాడాలని సీఎం రేవంత్ రెడ్డికి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ బీసీ బిల్లులపై ప్రశ్నించాలని, పార్లమెంటును స్తంభింపజేయాలని, బీసీ ఓట్లతో గెలుపొందిన రాష్ట్ర జాతీయ పార్టీల ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి పెంచాలని, అవసరమైతే, నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీనామాలు చేసిన నేతలను ఆదర్శంగా తీసుకొని రాజీనామాలు చేయాలని, బీసీలు బ్రహ్మరథం పట్టి, బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపిస్థారని నరేందర్ అన్నారు. రాష్ట్ర జాతీయ పార్టీల ఎంపీలు రిజర్వేషన్ల విషయంలో ఇంకను మౌనంగా ఉంటే ఇక బీసీలు సహించారని వారి ఇండ్లను ముత్తడించడం ఖాయమని నరేందర్ అన్నారు రిజర్వేషన్ల సాధనకై బీసీలు చేస్తున్న శాంతియుత పోరాటాలను అణచడానికి అనేక శక్తులు కుట్రలు పన్నుతున్నాయని బీసీల న్యాయమైన పోరాటాలను ఏ శక్తులు అడ్డుకోలేవని పొలాస నరేందర్ అన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

### 1655 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన సేవలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1655 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీగణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కోడలు పుట్టినరోజు సందర్భంగా దొంతుల భాగ్యలక్ష్మి మామ జ్ఞాపకార్థం మల్లారం రాజ్యలక్ష్మి కార్తీక సోమవారం సందర్భంగా పేదవాళ్లకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహాలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



# లింగంపేటలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో:

### ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆకస్మిక పర్యటన.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ లింగంపేట మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను ఈరోజు ఆకస్మికంగా పరిశీలించారు. పర్యటన సందర్భంగా విద్యార్థులతో స్వయంగా మాట్లాడి, వారికి అందజేస్తున్న అన్నం నాణ్యత తక్కువగా ఉందని విద్యార్థులు తెలిపినప్పుడు, ఎమ్మెల్యే గారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే రైస్ సరఫరాదారులతో మాట్లాడి, తక్షణమే మంచి నాణ్యత గల బియ్యం సరఫరా చేయాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరువాత ఎమ్మెల్యే గారు టీచర్ల హాజరు రిజిస్టర్ను పరిశీలించగా, ఒకరు స్కూల్లో లేరని, వారు ఎంఈఓ కార్యాలయానికి స్కూల్ పనుల నిమిత్తం వెళ్లారని తెలిసింది. దీనిపై ఎమ్మెల్యే స్వయంగా మండల విద్యా అధికారి (ఎంఈఓ)తో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం టీచర్లకు సూచిస్తూ, “పాఠశాల సమయాల్లో విద్యార్థులతోనే గడపాలి, ఇతర పనుల కోసం స్కూల్ సమయాన్ని వాడకూడదు” అని అన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, తాను త్వరలో మళ్లీ పాఠశాలను సందర్శిస్తానని, అప్పటికి విద్యార్థుల నుండి ఎలాంటి ఫిర్యాదులు వినకూడదని హెచ్చరించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతరం కృషి చేస్తున్నారు.



# రిటైర్డ్ రెవెన్యూ పెన్షనర్ల ఇండియన్ చెస్ కార్యక్రమం..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్తబీ**

కరీంనగర్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రెవెన్యూ క్లబ్ వారి సౌజన్యంతో జిల్లా పెన్షన్ ఉద్యోగస్తులు ఇండియన్ చెస్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగులు ఆనందంగా స్నేహభావంతో ఆరోగ్యంగా క్రీడలు నిర్వహిస్తే సంతోషంగా ఉంటారని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మోసం అంజయ్య ,పెండ్యాల కేశవరెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి , పెన్షనర్లు రెవెన్యూ రిటైర్డ్ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# బురదను తొలగించండి మహాప్రభో..

## బురదలో గిరిజనుల వినూత్న నిరసన

**రోలుగుంట/ చీడికాడ**

**నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం అర్ల,శరభవరం పంచాయతీ పరిధిలో రాజన్నపేట నుండి అర్ల వెళ్లే రోడ్డు బోడు మెట్ట వద్ద బురద ఊబి తొలగించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం బురదలోదిగి నిరసన దీక్ష చేపట్టారు. శరభవరం పంచాయతీ పరిధిలో వడ్డీప నుండి రాజన్నపేట నుండి గదబపాలెం. గుర్రాల బై లు. తారు రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందనీ,వడ్డీప నుండి అర్ల ప్రధానమంత్రి రోజ్గార్ యోజన సడక్ పథకం కింద తారు రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు.రాజన్నపేట బోడి మెట్ట నల్లరాయి క్వారీ రోడ్డు నిర్మాణం నిమిత్తం కొత్త రోడ్డు ఫార్మేషన్ చేశారు. ఫార్మేషన్ చేసిన రోడ్డు నెట్ అంత కలిపి తారు రోడ్డు వద్ద బురదగా ఊబి తయారైందన్నారు. దీనివల్ల రాత్రి వేళలో అనేక మంది గిరిజనులు బైక్ మీద ఊబిలో కూరుకు పోతున్నారని,దీంతో 108 కూడా రావడానికి ఆస్కారం లేదనీ. రేషన్ బియ్యం కోసం రాజన్నపేట కు కాళ్లనడకనే వెళ్లవలసిన పరిస్థితి నెలకొందని ,ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి రోడ్డు తారు రోడ్లు వేస్తున్నారు. ఈ రోడ్లన్నీ నల్లరాయి క్వారీ భారీ వాహనాల వల్ల తారు రోడ్డు బురద ఊబిగా తయారవుతున్నాయనీ. దీంతో చాలా ఇబ్బందులు గురవుతున్నామనీ. తక్షణమే ఊబిను తొలగించి రవాణాకు ఆటంకోలేకుండా చేయవలసిందిగా అధికారులను కోరుతున్నారు. ప్రధానమైన గిరిజన ప్రాంతాల్లో ఉన్న రోడ్లు నల్లరాయి క్వారీ రవాణా చేయడంతో ఉన్న రోడ్లన్నీ బురదగా మారిపోతున్నాయి. పూర్వం డోలీలే గతి అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం డోలి రహితగా గ్రామాలుగా తయారు



చేస్తామని చెప్తున్నారు ఒకవైపు ప్రకటనలు చేస్తున్నారు. మరోవైపు ఉన్న తారు రోడ్లను మైనింగ్ భారీ వాహనాలతో రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. క్వారీలు రావడంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తామని. రోడ్ల వైపు చెట్లు నాడుతామని గ్రామసభల్లో హామీలు ఇచ్చారు. నేటికీ సంవత్సరాలు అవుతున్న ఒక క్వారీ కూడా రోడ్డుపక్కల మొక్కలు నాటే పరిస్థితిలో లేదు. ఉన్న రోడ్లన్నీ కూడా భారీ వాహనాల వల్ల రోడ్లు అవుతున్నాయి. తక్షణమే బురదను తొలగించి కోరుతూ అధికారులకు వేడుకోవడం జరిగింది. లేని పరిస్థితిలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు,గిరిజన సంఘం నాయకులు నీలపు శ్రీను, చిన్ని, రమణ, తెలిపారు.

# ఇంటి పన్నులు అక్రమాలపై సమగ్ర ధర్యాప్తు జరిపించాలి

## సిపిఎం నేత వెంకన్న

**దేవరాపల్లి/ చీడికాడ**

**నీలగిరి వార్త ప్రతినిధి**

దేవరాపల్లి పంచాయితీలో ఇంటి పన్నులు వసూళ్లులో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర మైన దర్యాప్తు జరిపించి అవినీతికి పాల్పడిన వారిపై.వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ఎంపిడివో కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్ లో పిర్యాదు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మునగ పాక నుంచి దేవరాపల్లికి బదిలీ పై వచ్చిన బిల్ కలెక్టర్ దేవరాపల్లి గ్రామ ప్రజల కష్టాన్ని అదికార పార్టీ నాయకులు అండ దండలతో ఇంటి పన్నులు రూపంలో వసూళ్ళు చేసుకుని ప్రభుత్వానికి చెల్లించ కుండా స్వాహాచేసారని మండి పడ్డారు ఇందులో ఇతర సిబ్బంది హస్తం ఉన్నట్లుగా స్పష్టంగా అర్ద మౌతుందని తెలిపారు ఈ విషయమై పత్రికల్లో భహటాంగా వార్తలు వచ్చిన అదికార పార్టీ నాయకులు అండ దండలు ఉండడంతో ఈ బాగోతం పై ఎటువంటి విచారణ జరప లేదని తెలిపారు బిల్ కలెక్టర్ రికార్డులు,బీరువా తాళాలను సైతం నేటి వరకు అప్పగించ లేదని అన్నారు వాటిని స్వాధీనం చేసుకు నేందుకు స్థానిక పంచాయతీ ఈవో చేసిన ప్రయత్నాలు ఫలించ లేదన్నారు గత ఎడాది ఇంటి పన్ను సొమ్ము రూ.6 లక్షలే జమ చేసారని దేవరాపల్లి పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరం రూ.13 లక్షల మేర ఇంటి పన్ను వసూళ్ళు కావాల్సి ఉండగా గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మే 25 వ తేదీ వరకు రూ.6 లక్షలు మేర మాత్రమే బ్యాంక్ లో జమ అయ్యాయి మిగిలిన సొమ్ములో ఎంత మేర వసూలు అయ్యిందో సమగ్రమైన దర్యాప్తు జరిపితే తప్ప పూర్తి స్థాయిలో స్పష్టత రాదన్నారు పంచాయతీలో ఇప్పటికే ఇరిగేషన్ భూములకు గ్రామ కంఠాలకు ఇంటి నిర్మాణం అనుమతులు పేరిట పెద్ద ఎత్తున కొందరు అనధికారికంగా వసూళ్లకు పాల్పుడుతున్నారని



తెలిపారు గతంలో కూడా బాత్ రూములు కుంభకోణంలో పంచాయతీ ఇ ఓ సస్పెండ్ అయ్యారని ఇలా ఎంతో మంది అదికార పార్టీ నాయకులు చేతుల్లో అధికారులు బలై పోతున్నారనని ఆవేదన వ్యక్తంచేశారు ఈలాంటి పరిస్థితి ల్లో తాజాగా వెలుగులోకి వచ్చిన ఇంటి పన్నులు వసూళ్లు అవినీతి ఆరోపణలతో పంచాయతీలో సర్వత్రా చర్చనీయాంశంగా మారిందనని దీన్ని అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేపడితే అవినీతి అక్రమాలు బైట పడతాయని తెలిపారు విటితో పాటు 2024- 2025 ఆర్థిక సంఘం నిదుల్లో కూడా అవినీతి బట్ట బైలు అవుతుందని అన్నారు దీంతో ఇంటి పన్నులు వసూళ్లు లో జరిగిన.అవినీతి అక్రమాళ్ళు పై అన్ని కోణాల్లో సమగ్ర మైన దర్యాప్తు జరిపి నిగ్గు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని పిర్యాదు లో వెంకన్న డిమాండ్ చేశారు.

# ప్రజాధనంతోప్రణాళికలు లేకుండా కేంద్రాల నిర్వాహణ సాధ్యమేనా!

## వన్ధన్ వికాస కేంద్రాల నిర్వాహణపై కలెక్టర్ అసంతృప్తి

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ఏర్పాటు చేసిన వన్డేన్ వికాస కేంద్రాల ప్రజాధనంతో నిర్వాహణలో లక్షలు వెచ్చించిన ప్రణాళికలు లేకుండా కొనసాగించడం సాధ్యమేనా అంటూ జిల్లా కలెక్టర్ దినేష్కుమార్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మండలంలోని అరుకు కేంద్రంగా కొర్రాయి వన్డేన్ చిరుధ్యానాలతో బిస్కెట్లు కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. బిస్కెట్ల తయారీకి వినియోగించే యంత్రాల పనితీరుతోపాటు తయారీ విధానం, మార్కెటుకు అనుగుణంగా ఉత్పత్తిపై అడిగి తెలుసుకున్నారు. ఒక్కో కేంద్రం నిర్వాహణకు లక్షలు వెచ్చించిన మార్కెటుకు డిమాండ్ పెరిగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. లక్షలు వెచ్చించిన కేంద్రాలు మూతబడడానికేనా అంటు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రణాళికలు లేకుండా కేంద్రాలను నడపడం సాధ్యపడదని, దీనికతోడు తూతూ మంత్రంగా శిక్షణలు ఇప్పించి వికాస కేంద్రాలు సాధ్యపడదన్నారు. ఇప్పటికైన సంఘ మహిళలకు పూరిస్థాయిలో శిక్షణ ఇప్పించి వారికి ఉపాధినిచ్చేలా తోడ్పాటునివ్వాలని అధికారులను ఆదేశించారు. శిక్షణ ఇప్పించి అందులో నైపుణ్యం కలిగిన మహిళలను తీసుకుని కేంద్రాల నిర్వాహణకు అప్పగిస్తే మార్కెటింగ్ సాధ్యపడుతుందన్నారు. సాగర కుసుమ గుడలోని అడ్డాకులు, కొండచీపుర్ల వన్ధన్ వికాస కేంద్రంలో సందర్శించిన ఆయన యంత్రాలను పరిశీలించారు. అనంతరం మహిళలతో మాట్లాడారు. అడ్డాకుల ప్లేట్లు,



కొండచీపుర్లతో వచ్చే ఆదాయాన్ని అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్ల క్రితం యంత్రాలను సమకూర్చి ఆపై వదిలేశారని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మహిళల ఆదాయ మార్గం ఇదేనా అంటూ అధికారులపై చిందులు వేశారు. శిక్షణ ఇవ్వకుండా కేంద్రం ఎలా నడుపుతారని ఆయన ప్రశ్నించారు. కుట్టుమిషన్ తో ఆదాయం సమకూర్చుకునే మహిళలకు మిషన్ల కల్పనపై దృష్టి పెడతామని ఆయన పేర్కొన్నారు. డీఆర్డీఏ పీడీ మురళి, సర్పంచులు శారద, తౌడమ్మ, ఎంపీటీసీ సభ్యుడు దేవదాసు, అధికారులు పాల్గొన్నారు.

# బంగారం చోరీ కేసును చేదించిన పోలీసులు

**అపరిచిత వ్యక్తులతో జర జాగ్రత్త**

**సి.సి.టి.వి ఆధారంగా దుండగులను పట్టు బడ్డ వైనం.**

**దాదాపు 2.50 లక్షల రూపాయల విలువైన బంగారం స్వాధీనం**

**ముగ్గురు దుండగులు అరెస్ట్**

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త గా ఉండాలని, ఇళ్ల వద్దకు వచ్చి టివి రిపైర్ చేస్తాం, నెట్ కనెక్షన్ రిపేర్ కోసం వచ్చాం, అంటూ జనాభా తక్కువ గా ఉన్న ఇళ్లను ఎంచుకుని దొంగ తనాలు చేస్తున్న సంఘటనలు జరుగుతున్నా యని ఈ కోవకు చెంది తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం లో మహిళ ఒంటరిగా ఉన్న సమయం లో ముగ్గురు దుండగులు వచ్చి మెడలో మంగళసూత్రాలతో కూడిన బంగారు గొలుసు దొంగలించుకు పోయారని, వారిని పట్టుకుని కోర్ట్ లో హాజరు పరుస్తున్నట్లు తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఎస్సై మీడియా కు అందించిన వివరాల ప్రకారం, తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం లో గన్నిన నరసమాంబ అనే 70 ఏళ్ల వృద్ధురాలు ఇంటిలో ఒంటరిగా ఉండగా గత నెల 8 వ తేదీ సాయంత్రం అపరిచిత వ్యక్తులు టివి బాగుచేయలని ఆమె ఇంటికి వచ్చారని, టివి రిపేర్ లేదు బాగుంది అనే చెప్పగా, మీ దగ్గరకు వచ్చినట్లు సాక్ష్యం



ఉండాలని ఫోటో తీసు కుంటామని టివి ఉన్న రూమ్ లోకి వచ్చారు. బ్లూ కలర్ మోటార్ బైక్ పై మరొక వ్యక్తి ఇంటిలోకి వచ్చి వృద్ధురాలి మెడలో బంగారు గొలుసుని లాక్కొని ముగ్గురు వ్యక్తులు పారిపోయారని ఈ మేరకు కేసు నమోదు చేసి, కొవ్వూరు డిఎస్పీ ఆదేశాల మేరకు, కొవ్వూరు రూరల్ సి.ఐ విజయబాబు పర్యవేక్షణ లో కొవ్వూరు క్రయిం స్టేషన్ ఎస్సై రవీంద్ర , తాళ్లపూడి ట్రైనీ ఎస్సై ఆదిత్య శ్రీనివాస్, దర్యాప్తు చేయగా సోమవారం బల్లిపాడు గ్రామం వద్ద దొంగిలించిన సొత్తు తో బైక్ తో సహా పట్టు బడ్డారని ఎస్సై తెలిపారు. దర్యాప్తు లో దుండగులను పట్టుకోవడానికి సీసీ టీవీలు ద్వారా సాధ్యమైందని తెలిపారు.



# మత్స్యకారులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు సోమవారం నిత్యావసర సరకులు అందజేశారు. కొవ్వూరు లోని పి. ఎమ్ఎమ్ఎమ్ హైస్కూల్లో మత్స్యకారులకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు చేతులమీదుగా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొవ్వూరు రూరల్, అర్బన్ లో ఉపాధి కోల్పోయిన మొత్తం 995 మంది మత్స్యకారులను ప్రభుత్వం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, మండల తహసీల్దార్ దుర్గాప్రసాద్, మున్సిపల్ ఛైర్ పర్సన్ భావన రత్నకుమారి, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని బి ముత్యాలరావు ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల దగ్గర నుండి వసూలు చేసిన డబ్బులను తక్షణమే తిరిగి చెల్లించాలి... ఎస్ఎఫ్ఐ

**ఎమ్మిగనూరు నవంబర్ 3 (నీలగిరి వార్త)**

ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అక్రమ రుసుము వసూళ్లను చేయటాన్ని ఖండిస్తూ సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మిగనూరు మార్చని సోమప్ప పాఠశాలలో ఆ పాఠశాలలో సుమారు 3,600 మంది విద్యార్థినీలు చదువుకుంటుండగా, ఈ విద్యా సంవత్సరం (2025%-%26)లో కొత్తగా చేరిన 850 మంది విద్యార్థినీల దగ్గర ప్రతి ఒక్కరి వద్ద నుంచి రూ.150 చొప్పున ఎలాంటి రశీదు లేకుండా వసూలు చేయడం, అలాగే గత సంవత్సరం (2024%-%25)లో 10వ తరగతి పూర్తి చేసుకున్న 700 మంది విద్యార్థుల వద్ద నుంచి బదిలీ సర్టిఫికెట్ (టిసి) ఇచ్చే పేరుతో రూ.100 చొప్పున మొత్తం రూ.1,97,500 వసూలు చేయడం అత్యంత అన్యాయం అన్నారు. ఒకవైపు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రభుత్వ బడుల మెయింటెనెన్స్ కోసం అంటూ తల్లికి వందనంలో 2వేల రూపాయలు కోతవిధిస్తే మరి ఇక్కడ మాత్రం మెయింటెనెన్స్ పేరుతో చదువుకోడానికి వచ్చిన పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులపై ఈ విధంగా ఆర్థిక భారం మోపడం అప్రజాస్వామికమని, విద్యా హక్కును దెబ్బతీసే చర్య అని వారు తీవ్రంగా విమర్శించారు. తక్షణమే విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని, ప్రధానోపాధ్యాయుడు కె. కృష్ణమూర్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. లేని పక్షంలో విద్యార్థులతో కలసి ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీవాసులు, అమర్, అంజి పాల్గొన్నారు.



# ప్రభుత్వం తో పాటు చారిటిబుల్ ట్రస్ట్ ద్వారా కూడా తుఫాన్ భాదితులకు సేవలు - ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ నేపథ్యం లో చేపలు వేటకు వెళ్లే అగ్నికుల క్షత్రియులు తుఫాన్ లో పనులు కోల్పోయిన వారిగా1330 మందిని కొవ్వూరు నియోజక వర్గం లో గుర్తించటం జరిగిందని వారి అందరికి ప్రభుత్వం నుండి 50 కేజీల బియ్యం తో పాటు నిత్యావసరాలు అందిస్తు న్నామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం లో మొత్తం 9 ఇళ్లు తుఫాన్ కు పాడైనాయని వారికి ప్రభుత్వ సేవలతో పాటు ప్రవేట్ సంస్థలు కూడా ముందుకు వచ్చి వారి దాతృత్వాన్ని కనబరు స్తున్నారని అన్నారు. వారిలో పోచవరం గ్రామాని కి చెందిన డా.బిషప్ గెడ్డం విలియమ్స్, ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ఒకరని వారి ద్వారా తాళ్లపూడి మండలం లో తుఫాన్ లో ఇళ్ళు పడిపోయిన వారికి 9 మందికి ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అంద చేశారు. కాగా తాళ్లపూడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ఏ.సి, అన్నదేవరపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ఏ.సి ని అందచేశారు. గతంలో కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి 18 ఆక్సిజన్ సిలిండర్ లు అందజేశారని పి4 క్రింద పలు పేద కుటుంబాలకు సహాయం తొ పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా భాగం పంచుకుంటూన్నారని విలియమ్స్ ని ఆయన కుమారుడు ట్రస్ట్ చైర్మన్ మనష్షే బాబు (నాని ) ను ఎమ్మెల్యే అభినందించారు. అలాగే ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, తహశీల్దార్, టీడీపీ నాయకులు సిద్దా దుర్గాప్రసాద్ జనసేన మండల పార్టీ అధ్యక్షులు గంటా కృష్ణ, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, గెడ్డం మధు బాబు తదితరులు హాజరయ్యారు.



# కబ్జాదారులకు ఆర్టీసీ అధికారులు వత్తాసు పలుకుతున్న వైనం...

**కర్నూలు జిల్లా బ్యూరో,(నీలగిరి వార్త)**

**3.11. 2025**



మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలోని కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న ఆర్టీసీ అధికారులు.ఆర్టీసీ అధికారులు నిద్రమత్తులో ఉన్నారా మామూల మత్తులో తూగుతున్నారో తెలియదుగానీ టిడిపి నేత తన నిర్మించుకున్న లాడ్జ కు మెట్ల కోసం ఏకంగా ఆర్టీసీ కాంపౌండ్ పగలగొట్టి మెట్ల మార్గం ఏర్పాటు చేసుకున్నాడు. అంతే కాకుండా ఆర్టీసీ బస్సులు నిలవడానికి ఉన్న స్థలంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల లాడ్జిలో బస చేయించి వారి వాహనాలను బస్టాండ్ ఆవరణంలోనే పార్కు చేస్తూ దర్జాగా లక్షల సంపాదిస్తున్నాడు. ఈ తతంగమంతా గత ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న ఆర్టీసీ అధికారులు అటువైపు తొంగి చూడకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.

**మంత్రాలయంలో టిడిపి**

నాయకుడు బరితెగించి కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నాడు. ఆర్టీసీ బస్టాండ్ కాంపౌండ్ వాల్ పగలగొట్టి తను నిర్మించుకున్న లాడ్జ్ కు మెట్లు ఏర్పాటు చేసుకుని లాడ్జికి వచ్చే భక్తాదుల వాహనాలను ఆర్టీసీ స్థలంలో నిలుపుతూ పార్కింగ్గా వినియోగిస్తున్నాడు. ఈ విషయంపై పలుమార్లు స్థానికులు, ప్రయాణికులు ఫిర్యాదు చేయడంతో ఆర్టీసీ అధికారులకు, ఆ నాయకుడికి మెట్లు తీసివేయాలని పార్కింగ్ వాహనాలు నిలపరాదని సూచించిన లెక్కచేయకుండా అలానే కొనసాగిస్తున్నారు దీంతో ఆర్టీసీ బస్సు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది ఏకంగా ఎమ్మిగనూరు డిపో మేనేజర్ రంగంలోకి దిగి ఆర్టీసీ స్థలంలో మెట్లు నిర్మించుకోవడం వాహనాలు నిలపడం నేరమని తీసివేయాలని చెప్పిన వినకుండా అలానే కొనసాగిస్తున్నాడు. అయితే నలుగురికి ఆదర్శంగా నిలవాల్సిన వ్యక్తి ఇలా చేయడం దారుణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.లిటిడిపి జిల్లా ముఖ్య నాయకుడు అనుచరుడు కావడంతో ఆర్టీసీ అధికారులు కూడా నోటిమాటగా ఒకసారి చెప్పి అటువైపు తొంగి చూడకపోవడంతో ఆర్టీసీ కాంపౌండ్ ఒకరిని చూసి ఒకరు ధ్వంసం చేస్తున్నారు.ఆర్టీసీ అధికారులపై ఏమాత్రం ఒత్తిడి వచ్చిందో తెలియదు గానీ ఒక్కసారి నోటి మాటగా చెప్పి ఇక అటువైపు తొంగి చూడకపోవడంతో ఆ నాయకుడికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి మెట్ల మార్గం తొలగించాలని గ్రామస్తులు ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నారు.